ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఖం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 1 అక్టోబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 194 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఢిల్లీకి వెళ్లిన సిఎం రేవంత్ రెడ్డి



## అక్టోబర్ 9న డీఎస్సీ నియామక పత్రాలు

### 55 రోజుల్లోనే డీఎస్సీ ఫలితాలు ఇచ్చాం

### డిఎస్సీ ఫలితాలు విడుదల చేసిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబర్30(అక్షరం న్యూస్):**
అక్టోబర్ 9వ తేదీన ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ నియామక పత్రాలు అందజేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఉదయం సచివాలయంలో డీఎస్సీ పరీక్షల ఫలితాలను సిఎం రేవంత్ విడుదల చేసారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేవలం 55 రోజుల్లోనే డీఎస్సీ ఫలితాలు ఇచ్చామని తెలిపారు. 1:3 నిష్పత్తిలో వెరిఫికేషన్ ఉంటుందని చెప్పారు. అక్టోబర్ 9న ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు ఇస్తామని ప్రకటించారు. పదేళ్లలో గత ప్రభుత్వం ఒకే ఒక్క డీఎస్సీ ఇచ్చిందని విమర్శించారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని, త్వరలోనే గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు ఇస్తామని సిఎం రేవంత్ రెడ్డి వివరించారు.




## డిజిటల్ కార్డులపై 3నుంచి క్షేత్రస్థాయి పరిశీలన

### అధికారులతో మరోమారు సిఎం రేవంత్ సమీక్ష




**హైదరాబాద్,సెప్టెంబర్30(అక్షరం న్యూస్):**
కుటుంబ డిజిటల్ కార్డుల పంపిణీ సమయంలో కుటుంబ సభ్యులు అంగీకరిస్తేనే కుటుంబం ఫొటో తీయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం గుర్తించిన కుటుంబాన్ని నిర్ధరించాలన్నారు. కుటుంబ డిజిటల్ కార్డులపై సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. డిజిటల్ కార్డుల కోసం సేకరించే వివరాలను అధికారులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.అక్టోబరు 3 నుంచి 7 వరకు పైలట్ ప్రాజెక్టులో భాగంగా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాలు, 238 ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలి. కొత్త సభ్యులకు జత చేసి, చనిపోయిన వారిని తొలగించాలి. పైలెట్ ప్రాజెక్టులో ఎదురైన వివరాలతో నివేదిక తయారు చేయాలి. కుటుంబ సభ్యుల వివరాల మార్పులు చేర్పుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేక, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## కంటతడి పెట్టిన మంత్రి కొండా సురేఖ

### ట్రోలింగ్ పట్ల భావోద్వేగానికి గురయిన మంత్రి

### కేటీఆర్ బట్టలు ఊడదీసి పరిగెత్తిస్తామని ఘాటు వ్యాఖ్యలు



## రైతులను రోడ్డుకీడ్చిన ఘనత బిజెపిది

### వీరు రైతుల గురించి మాట్లాడడమా

### బిజెపి నేతల ధర్నాపై మండిపడ్డ తుమ్మల



**హైదరాబాద్,సెప్టెంబర్30(అక్షరం న్యూస్):**
కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం వెయ్యి ఎలుకలు తిన్న పిల్లి.. కాశీకి పోయినట్లుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. రైతులను రాజధాని వీధులకు ఈడ్చిన ఘనత బిజెపిదన్నారు. రైతు చట్టాలతో ఎంతమంది ఉసురు తీసారో చెప్పగలరా అని ప్రశ్నించారు. చాలా మంది రైతులకు రుణమాఫీ జరగలేదని భాజపా నాయకులు ఆరోపిస్తున్న నేపథ్యంలో ఆయన ఈ ప్రకటన విడుదల చేశారు. 2022 కల్లా రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న వాగ్దానాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రైతుల ఆదాయం రెట్టింపు కాదు కదా.. గత పదేళ్లలో పెరిగిన ఖర్చులతో పోల్చుకుంటే నికర ఆదాయం పెరగని వాళ్లందరి సమాచారం మీ దగ్గర ఉందా? స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేసి.. రైతులను ఆదుకోవాలంటూ రాజధాని వీధుల్లోకి వచ్చి నిరసన వ్యక్తం చేస్తున్న వారి విజ్ఞప్తులను ఎప్పుడైనా పట్టించుకున్నారా? భాజపా పాలిత రాష్ట్రాల్లో ఏ ఒక్క రాష్ట్రంలోనైనా రుణమాఫీ చేసి చూపించగలరా? రూ. లక్షల కోట్లు ఎగ్గొట్టిన పారిశ్రామికవేత్తల నుంచి నిధులు రికవరీ చేసి దేశవ్యాప్తంగా ఉన్న రైతుల రుణమాఫీ చేయగల నిబద్ధత మీకుందా? కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రైతులకు భరోసా కల్పించే బాధ్యత మాది. ఇప్పటికే సన్న ధాన్యానికి రూ.500 బోనస్ ప్రకటించాం. పంటలన్నింటినీ మద్దతు ధరకే కొనుగోలు చేసేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని తుమ్మల పేర్కొన్నారు.

## కాళేశ్వరం అవినీతిపై దేశమంతా తెలుసు

### తప్పులు కప్పిపుచ్చుకునేందుకే బిఆర్ఎస్ ఆరోపణలు

### మండిపడ్డ మంత్రి సీతక్క



## ముడా కేసులో ఈడీ చర్యలు

### సిద్దరామయ్యపై కేసు నమోదు



## హైదరాబాద్ మెట్రో యాజమాన్యం షాక్

### మెట్రో పార్కింగ్‌కు ఇక ఫీజు చెల్లించాల్సిందే



# అక్టోబర్ 9న డీఎస్సీ నియామక పత్రాలు

డీఎస్సీ 2024 ఫలితాలను విడుదల చేసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరో గుడ్ న్యూస్ చెప్పారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు పరిస్థితులు ఖాళీలు చూసుకొని డీఎస్సీపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఉద్యోగ నియామక ప్రక్రియ అనేది నిరంతరం సాగేదని అన్నారు. ఇప్పుడు డీఎస్సీ ప్రక్రియ నియామక ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఇందులో ఉన్న మిగిలిపోయే ఖాళీలు, కొత్తగా ఏర్పడే ఖాళీలు తెప్పించు కొని డీఎస్సీపై నిర్ణయం తీసుకుంటామన్నారు. కచ్చితంగా ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకారమే ఉద్యోగాలు నియామకాలు జరుగుతాయన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఏ ఉద్యోగం కూడా ఖాళీ లేకుండా భర్తీ చేస్తామని అన్నారు. త్వరలోనే గ్రూప్ 1 రిజల్ట్స్ కూడా ఇస్తామన్నారు. గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసింది కానీ అక్కడ కనీస వసతులు కల్పించడంలో పూర్తి ఫెయిల్ అయిందన్నారు. పిట్టగూళ్లలో, పౌల్ట్రీ ఫామ్‌లో పేదల పిల్లలను వదిలేశారని ఆరోపించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయబోతున్నామని రేవంత్ ప్రకటించారు. ప్రతి నియోజకవర్గానికి ఇరవై నుంచి ఇరవై ఐదు ఎకరాలల్లో ఈ విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ మైనార్టీ విద్యార్థులను ఒకే చోట విద్యను అందించబోతున్నామని తెలిపారు. యూనివర్శిటీ స్థాయిలో ఈ రెసిడెన్సియల్ స్కూల్స్ ఉంటాయని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద ముందుగా కొడంగల్, మధిరలో ఏర్పాటు చేస్తున్నామని ఇప్పటికే పనులు కూడా ప్రారంభమైనట్టు పేర్కొన్నారు. టెట్ తర్వాతనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. త్వరలోనే గ్రూప్ వన్ ఫలితాలు విడుదల చేస్తామని ప్రకటించారు. విద్యాశాఖ అధికారులు అతి తక్కువ సమయంలో ఉద్యోగాల భర్తీకి కృషి చేశారని అన్నారు. వారికి అభినందనలు తెలిపారు. 26ఆప్షన్ కింద డీఎస్సీ నిర్వహించామని వివరించారు. 1:3ప్రాతిపాదికన ఫలితాల ప్రకటించిన తర్వాత సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని తెలిపారు. దసరా లోపే 9అక్టోబర్ నాడు ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒకే ఒక్క నోటిఫికేషన్ వేసిందని మండిపడ్డారు.మాజీ సీఎం కేసీఆర్ కేవలం 7, 857
టీచర్లను మాత్రమే నియమించారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరి వల్ల పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య మీద పెట్టేది ఖర్చు కాదని తెలిపారు. పది నెలల్లోనే 11062 టీచర్ల భర్తీకి తాము కృషి చేశామని అన్నారు. ఇది తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని తెలిపారు.తమ ప్రభుత్వం వచ్చిన అనతికాలంలోనే 30వేల ఉద్యోగ పత్రాలు అందజేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. గురుకులాల గురించి కేసీఆర్ చెప్పారని..కానీ మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. వంద నియోజక వర్గాల్లో యంగ్ ఇండియా ఇంటి గ్రెటెడ్ స్కూల్స్ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పదేళ్లలో కేసీఆర్ టీచర్ల పదోన్నతులు, బదిలీలు ఎందుకు చేయలేదని నిలదీశారు. దీని వల్ల టీచర్లలో నిరాశ ఏర్పడిందని చెప్పారు. 36వేల మంది టీచర్ల బదిలీలను ఎలాంటి విమర్శలు లేకుండా తాము పూర్తి చేశామని తెలిపారు. కేసీఆర్ హయాంలో ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోలేదని.. దాని వల్ల కొంత సమస్యలు వచ్చాయని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

# కంటతడి పెట్టిన మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్,సెప్టెంబర్30(అక్షరం న్యూస్):**
మంత్రి కొండా సురేఖ కంటతడి పెట్టారు. తనపై ట్రోలింగ్ వ్యవహారంపై సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఆమె తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. పలుమార్లు కంటతడి పెట్టారు. తనపై ట్రోలింగ్ పట్ల మంత్రి భావోద్వేగానికి గురయ్యారు. కేటీఆర్ ఖబడ్దార్ .. ఖబడ్దార్ కేసీఆర్ అని ఆమె హెచ్చరించారు. ఈ ట్రోలింగ్ వీడియోలను మీ చెల్లికి, తల్లికి చూపించు కేటీఆర్ అని అన్నారు. ఇకపై ట్రోలింగ్ చేస్తే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. అన్ని పార్టీల వాళ్లు తనను అక్కా అని, తన భర్తను బావ అని పిలుస్తారని ఆమె చెప్పారు. ఇంకోసారి ఇలా చేస్తే కేటీఆర్ బట్టలు ఊడదీసి పరిగెత్తిస్తామని ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. రఘునందన్ కాల్ చేసి క్షమించమని అడిగాడని, అక్కా క్షమించు కాళు మొక్కుతా అని రఘునందన్ అన్నాడని ప్రస్తావించారు. సిగ్గు లజ్జ ఉంటే బట్టలు లేకుండా తిరుగాలంటూ రఘునందన్‌ను విమర్శించారు. ఏదో ఒకరోజు ప్రజలు తిరగబడతారు. చేనేత కార్మికుల ఓట్లతో గెలిచి పద్మశాలి బిడ్డను ఇంత అవమనపరుస్తారా?. మానసిక వేదన కలిగించి కుటుంబాల్లో ఇబ్బంది పెడుతారా?. నాకు మంత్రి పదవి ఇవ్వాల్సి వస్తుందనే కేసీఆర్ మహిళకు మంత్రిపదవి ఇవ్వలేదు. రెండవరసారి అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్‌లో భారీ మార్పులు వచ్చాయి. బీఆర్ఎస్ నాయకులు డబ్బు మదం ఎక్కి పిచ్చిగా ప్రవర్తిస్తున్నారు అని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ట్రోల్ చేస్తున్న ఫొటోల్లో తప్పు ఏముందో కేసీఆర్ భార్య శోభమ్మ చెప్పాలని మంత్రి కొండ సురేఖ అన్నారు. 'ఉన్నత వర్గం అనే బలుపు బీఆర్ఎస్‌కు ఉంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు సంబంధించిన మహిళలపై ఇలాంటి ట్రోలింగ్ చేస్తున్నారు. పనులు కావాలంటే నా దగ్గరికి రండి అని గత పాలకులు ఇబ్బంది పెట్టారు. హరీష్ డీపీ పెట్టుకొని ట్రోల్ చేస్తున్నారు. కేటీఆర్ హరీశ్ భేషరతుగా క్షమాపణ చెప్పాలి. డిస్కో డాన్సులు నేర్పిందే మీ చెల్లి. అమెరికా సంస్కృతి తెచ్చి బతుకమ్మకు అంటించింది మీ చెల్లి. బతుకమ్మ సహజత్వాన్ని చెదగొట్టిందే మీ చెల్లి
అంటూ మంత్రి ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

# హైదరాబాద్ మెట్రో యాజమాన్యం షాక్

**హైదరాబాద్,సెప్టెంబర్30(అక్షరం న్యూస్):**
ప్రయాణికులకు హైదరాబాద్ మెట్రో యాజమాన్యం షాక్ ఇచ్చింది. నాగోల్, మియాపూర్ స్టేషన్ల వద్ద వాహనాల ఉచిత పార్కింగ్ సౌకర్యాన్ని ఎత్తేస్తూ మరోసారి నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ 6నుంచి నాగోల్, మియాపూర్ మెట్రో పార్కింగ్ వద్ద ఛార్జీలు వసూలు చేయనున్నట్లు యాజమాన్యం తెలిపింది. అయితే గతంలోనూ పార్కింగ్ ఫీజు వసూలు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టగా.. ప్రయాణికుల నుంచి తీవ్రస్థాయిలో వ్యతిరేకత వచ్చింది. ఈ ఏడాది ఆగస్టు 14నుంచి ఛార్జీలు వసూలు చేస్తామని చెప్పడంతో పెద్దఎత్తున నిరసనలు చేపట్టారు. పలు రాజకీయ పార్టీలు సైతం ప్రయాణికులకు మద్దతు తెలిపాయి. నగరవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేయడం, మహా ధర్నాకు పిలుపునివ్వడంతో మెట్రో అధికారులు వెనక్కి తగ్గారు. తమ నిర్ణయాన్ని తాత్కాలికంగా వెనక్కి తీసుకున్నారు. దీంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. అయితే తాజాగా మళ్లీ నాగోల్, మియాపూర్ స్టేషన్ల వద్ద పార్కింగ్ ఫీజు వసూలు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. దీంతో మరోసారి వారి నిర్ణయంపై ప్రయాణికులు మండిపడుతున్నారు. పెద్దఎత్తున దోపిడీకి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ ఆగస్టు 14నుంచి మెట్రో స్టేషన్ల వద్ద వాహనాల పార్కింగ్ ఫీజు వసూలు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు ప్రీపెయిడ్ పార్కింగ్ బోర్డులు ఏర్పాటు చేశారు. అయితే అదే రోజు ఉదయం నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద పార్కింగ్ చేసేందుకు వెళ్లిన ప్రయాణికులు బోర్డు చూసి అవాక్కయ్యారు. దీంతో అందరూ ఒక్కసారిగా నాగోల్ మెట్రో స్టేషన్‌లో ఆందోళనకు దిగారు. ఎప్పటిలాగే ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అరకొర జీతాలతో జూబ్లీహిల్స్, మాదాపూర్ ప్రాంతాల్లో ఉండలేక నాగోల్, ఎల్బీ నగర్ ప్రాంతాల్లో ఉంటున్నామని, ఛార్జీలు కాకుండా అదనంగా పార్కింగ్ ఫీజు చెల్లించాలంటూ మెట్రో కొత్త రూల్స్ తీసుకురావడం దారుణం అని మండిపడ్డారు.
ద్విచక్రవాహనాన్ని 2గంటలు పార్కింగ్ చేస్తే రూ. 10, అలాగే 8గంటలపాటు చేస్తే రూ. 25 చెల్లించాలి. 12గంటలపాటు పార్క్ చేయాల్సి వస్తే రూ. 40కట్టాలి. ఓ కారు రెండు గంటలు పార్క్ చేస్తే రూ. 30, 8గంటలపాటు అయితే రూ. 75, 12గంటలపాటు పార్క్ చేస్తే రూ. 120 చెల్లించాలి. అదనంగా ఒక్కో గంటకు మరో రూ. 5చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. 40శాతం డిస్కౌంట్‌తో నెలవారీ పాసులు ఇచ్చేందుకు సైతం మెట్రో అధికారులు సౌలభ్యం కల్పించారు. పోనీ ఇంత నగదు వసూలు చేసినప్పటికీ కూడా వాహనాల భద్రతకు మాత్రం భరోసా ఇవ్వడం లేదు. వాహనాలు దొంగతనాలకు గురైనా, దెబ్బతిన్నా, ఏవైనా వస్తువులు పోయినా తమకు ఎలాంటి సంబంధం లేదంటూ అధికారులు బోర్డు పెట్టడంపైనా వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ వంటి ప్రాంతాలకు వెళ్లేవారు రోజుకు రూ. 40 అంటే నెలకు రూ. 1200 వందలు చెల్లించాలని, దీని వల్ల తమ కుటుంబాలపై ఆర్థిక భారం పడుతుందని వారు వాపోయారు. దీంతో వారంతా నిరసనలకు దిగారు. పెద్దఎత్తున ఆందోళనలు చేస్తుండడంతో మెట్రో యాజమాన్యం వెనక్కి తగ్గింది. ప్రస్తుతం మళ్లీ అదే విధానాన్ని తీసుకురావడంతో ఇప్పుడు ప్రయాణికులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

# మూసీ ప్రజల ఆగ్రహావేశాలను గుర్తించాలి !

ఏ ప్రభుత్వం వచ్చినా..తమ ప్రాధాన్యాలనే ఎంచుకుంటున్నారు తప్ప ప్రజల ఎజెండాతో ముందుకు పోవడం లేదు. ప్రజలకు ఏం చేస్తే మేలు కలుగుతుంది..దీర్ఘకాల సమస్యలను ఎలా పరిష్కరించాలి అన్న ధ్యాస కాని, పట్టుదల కానీ ఉండడం లేదు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలాగే ఉంది. ఒక్కరి నాయకత్వంలో ప్రభుత్వం నడవడం లేదని తేలిపోయింది. మంత్రులు ఎవరికివారు ముందుకు సాగుతు న్నారు. ఎవరికి తోచిన ప్రకటనలు వారు చేస్తున్నారు. సమిష్టిగా నిర్ణయాలు జరగడం లేదన్న ప్రచారం వస్తోంది.రుణమాఫీ విషయంలో స్పష్టత లేకుండా పోయింది. రేషన్ కార్డుల్లో స్పష్టత లేదు. అనర్హుల కార్డులు తొలగించే చర్యలు కానరావడం లేదు. బియ్యం ధరలను పెంచడం లేదు. ఆరోగ్యశ్రీపైనా స్పష్టత లేదు. ఆస్పత్రులను బలోపేతం చేస్తే ఆరోగ్యశ్రీ అవసరం లేకుండా చేయవచ్చు. కానీ అలాంటి కార్యక్రమాలు కదలడం లేదు. అక్రమ నిర్మాణాలపైనా స్పష్టత కానరావడం లేదు. హైడ్రా చేపట్టిన కొన్ని కూల్చివేతలపై ప్రజల్లో స్పందన వచ్చిది. కానీ మూసీ కూల్చివేతల సరికి వచ్చే సరికి వ్యతిరేకత పెరుగుతోంది. మూసీ సుందరీకరణ ఎంత ముఖ్యమో..అక్కడి ప్రజల జీవనం కూడా అంతే ముఖ్యం. వారి అస్తుల రోణ కూడా అంతే ముఖ్యం అని తొలుత గుర్తించాలి. అంటే సామాన్యుల విషయంలో ఆచితూచి వ్యవహరించాల్సి ఉంది. గత 20 ఏళ్లుగా ఆక్రమణలను చూసీచూడనట్లుగా వదిలేసి ఇప్పటికిప్పుడు ప్రజలను రోడ్డున పడేస్తామంటే సరికాదు. బ్యాంక్ లోన్లపై ప్రభుత్వం ఏం చేయబోతుందో చెప్పడం లేదు. జాగాలు అమ్మినవారు ఎవరు..రిజిస్ట్రేషన్ చేసిన వారు..కరెంట్ ఇచ్చిన వారు,నల్లా ఇచ్చిన వారంతా ప్రభుత్వాధకారులే అని మరవరాదు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆచితూచి నిర్ణయాలు తీసుకోవడం మంచిది. ఆచరణ సాధ్యమయ్యే పనులే చేపట్టాలి. చెరువులు, జలాశయాల పరిరక్షణ అవసరమే. అంతమాత్రాన ఈ విషయంలో సామాన్యుల జీవితాలు కూడా ముఖ్యమేనని గమనించాలి. మూసీలో ఆక్రమణల పేరిట వేలాది ఇళ్లు కూల్చడం ప్రజల్లో వ్యతిరేకతకు దారితీస్తుంది. హైడ్రా చర్యల వల్ల ఏ పాపం తెలియనివాళ్లు నిరాశ్రయులు అవుతున్నారు. ఫాం హౌజ్‌లను, అతిథి గృహాలను నిబంధనలను అతిక్రమించి నిర్మిస్తే కూల్చినా ఫర్వాలేదు. అన్ని అనుమతుల తో పేదలు, మధ్యతరగతివారు నిర్మించుకున్న ఇల్లను అదికూడా, దశాబ్దాల క్రితం నిర్మించుకున్న వాటిని తొలగించాలనుకోవడం మంచిది కాదు. ప్రభుత్వ స్థలాలు, చెరువు శిఖంను అక్రమించడం పరిపాటిగా మారింది. రాజకీయ పార్టీలు ఇందుకు బాధ్యత వహించాలి. ఈ చర్యలను ఇకముందు ప్రోత్సహించకుండా చూసుకోవాలి. మూసీ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలనుకోవడంలో తప్పు లేదు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పం కూడా తప్పుకాదు. అయితే... దశాబ్దాలుగా మూసీలో ఆక్రమణలు జరిగాయి. వేలాది మంది ఇళ్లను నిర్మించుకున్నారు. ఫాం హౌస్‌ల కూల్చివేతలు జరిగినప్పుడు ప్రజల్లో సానుకూల స్పందన ఏర్పడింది. అయితే, హైడ్రా దూకుడు పెంచి సామాన్య ప్రజలు నిర్మించుకున్న ఇళ్లను కూడా కూల్చివేయడం ప్రారంభించగానే ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది. చెరువులు, జలాశయాల ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్లను ముందుగా నిర్ణయించకుండా, ఇతర శాఖల అనుమతులతో నిర్మించుకున్న ఇళ్లను కూల్చడం సమర్ధనీయం కాదు. అందుకే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోంది. దీనిని విపక్షాలు కూడా అవకాశంగా తీసుకుంటున్నాయి. దీంతో హైడ్రా చర్యలకు మొదటికే ముప్పు ఏర్పడే ప్రమాదం ఉంది. ప్రజల్లో వ్యతిరేకతకు దారితీస్తున్న చర్యల విషయంలో ఆచితూచి అడుగు వేయాల్సి ఉంటుంది. మరోవైపు మూసీనది ప్రక్షాళన పేరుతో జనావాసాలను ఖాళీ చేయించడంపై కూడా ప్రజల్లో ఆగ్రహావేశాలు నెలకొన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించాలి. క్షేత్రస్థాయిలో విషయాలను తెలుసుకోవాలి. కూల్చివేతలకు తాత్కాలికంగా విరామం ప్రకటించాలి. మొత్తం పరిస్థితిని సమీక్షించాలి. రెండు రోజుల క్రితం సంగారెడ్డి వద్ద ఎవరో చెరువులో నాలుగు అంతస్తుల భవనం నిర్మించుకున్నారు. అలాంటి వాటిని కూల్చగానే ప్రజలు హర్షించారు. మూసీ ఆక్రమణలు జరగడానికి గత ప్రభుత్వాలే కారణం. సంబంధిత అధికారులు పట్టించుకోలేదు. రాజకీయ పార్టీలు ఒత్తిళ్లు తెచ్చి ఆక్రమణల కు పాల్పడి నిర్మించుకున్న కాలనీలకు ఆయా శాఖల అధికారులతో నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలను సమకూర్చాయి. ఓట్లకోసం ఖాళీ స్థలాలను ఆక్రమింపజేయడం మన రాజకీయ పార్టీలకు అలవాటుగా మారింది. ఇలా ఆక్రమిత ప్రాంతాల్లో నిర్మితమైన ఇళ్లు చేతులు మారాయి. ఇప్పుడు డబ్బు పెట్టి వాటిని కొనుగోలు చేసినవాళ్లు లబోదిబోమంటున్నారు. కూల్చివేతలపై ప్రజల్లో వ్యతిరేకత బలపడకముందే ప్రభుత్వం మేలుకోవాలి. ప్రజల్లో మరింత వ్యతిరేక వ్యాపించక ముందే ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలి. తెలంగాణలో కూల్చివేతలు మాత్రమే జరుగుతున్నాయని, అభివృద్ధి పక్కకు పోయిందన్న వాదన వస్తోంది. నిజానికి ప్రజలకు ఏం చేస్తే బాగుంటుందో..ఏం చేస్తే రాష్ట్రం బాగుపడుతుందో అలాంటి వాటిపై దృష్టి సారించాలి. ప్రభుత్వం తలపెట్టిన మూసీ ప్రాజెక్టుపై మేధావులు, ఇంజనీర్లతో అధ్యయనం చేయాలి. ఆక్రమణలకు పాల్పడిన వారిని ముందుగా గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలి. ఆక్రమణలకు పాల్పడి ఇళ్లు నిర్మించి విక్రయించిన వారి నుంచి జరిమానా వసూలు చేసి బాధితులకు నష్టపరిహారం చెల్లించడం వంటి చర్యలపై దృష్టిపెట్టాలి. ఏళ్ల తరబడి ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల ఆక్రమణ అనేది హక్కుగా మారింది. హైడ్రా చర్యలను తొలుత స్వాగతించిన ప్రజలు, ప్రతిపక్షాలు ఇప్పుడు వ్యతిరేకిస్తున్నారు. అంటే ప్రజలకు ఇబ్బంద ఇకలిగితే ఎవరైనా గళం ఎత్తుతారు. ఈ క్రమంలో హైడ్రాకు విధివిధానలు ఖరారు చేయాలి. ప్రజలకు గుదిబండగా మారిన పథకాలను సమీక్షించాలి. అప్పుడే ప్రజలు స్వాగతిస్తారు. ఇందిరమ్మ ఇల్ల నిర్మాణం వేగం పెంచాలి. గ్రామాల ప్రజలు నగరాలపై పడకుండా గ్రామాల్లో పనులు జరిగేలా చూడాలి. అక్కడ ఉపాధి రంగాలను ప్రోత్సహించాలి. అప్పుడే నగరాలపై భారం కూడా తప్పుతుంది.



## ఆకాశ్ పబ్లిక్ పాఠశాల లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**చొప్పదండి /కరీంనగర్,సెప్టెంబర్ 30( అక్షరం న్యూస్ )**
చొప్పదండి పట్టణంలోని ఆకాశ్ పబ్లిక్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం లో బాగంగా కరస్పాండెంట్ స్వప్న మాట్లడుతు మన తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు బతుకమ్మ పండగ ప్రతిక అని పిల్లలకు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో పాఠశాల యాజమాన్యం సంజీవ్, మహేందర్, నవీన్,ఉపాధ్యయ బృందం,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు



# కాళేశ్వరం అవినీతిపై దేశమంతా తెలుసు

**హైదరాబాద్,సెప్టెంబర్30(అక్షరం న్యూస్):**
కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో భారాస చేసిన అవినీతి దేశమంతా తెలుసని మంత్రి సీతక్క పేర్కొన్నారు. భారాస పాలనలో జరిగిన తప్పిదాలను కనుమరుగు చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. గత పదేళ్లలో మూసీ పరివాహకంలో ఎన్నో అక్రమ కట్టడాలు వెలిశాయన్నారు. కొందరు చెరువుల మధ్యలో భవనాలను నిర్మించారన్నారు. మూసీ పరివాహకంలో ఎక్కువగా నేతల భవనాలే ఉన్నాయని, వాటిని పేదలకు అ÷-దదెకు ఇచ్చారని విమర్శించారు. మూసీలో ఆక్రమణలతో అందరికీ ఇబ్బందులు వస్తున్నాయని చెప్పారు. సామాన్యులకు
నష్టం కలగకుండా చూస్తామన్నారు. ఇళ్లు కోల్పోతున్న పేదలకు స్థిర నివాసం కల్పిస్తామన్నారు. మిడ్ మానేరు, మల్లన్నసాగర్ ప్రాజెక్టుల విషయంలో నిర్వాసితులను భారాస ఎంత నిర్దాక్షిణ్యంగా ఖాళీ చేయించారో అందరికీ తెలుసని, ఇప్పుడు హరీశ్‌రావు, కేటీఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారని దుయ్యబట్టారు.

## ఢిల్లీకి వెళ్లిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబర్30(అక్షరం న్యూస్):**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీకి బయల్దేరారు. ఇటీవల జమ్మూకశ్మీర్ ఎన్నికల ప్రచారంలో అస్వస్థతకు గురైన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను మంగళవారం ఆయన పరామర్శించనున్నారు. ఆ తర్వాత దిల్లీలోని పార్టీ ముఖ్యనేతలతో సమావేశం కానున్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన తదితర అంశాలపై ప్రతిపక్షాల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు ఎదురవుతున్న నేపథ్యంలో, ఈ నిర్ణయం తీసుకోవడం వెనక ఉన్న కారణాలను ఆయన అధిష్ఠానానికి వివరించే అవకాశముంది.

# ముడా కేసులో ఈడీ చర్యలు

బెంగళూరు,సెప్టెంబర్ 30 కర్ణాటక సీఎం సిద్ధరామయ్యపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోమవారం చర్యలు చేపట్టింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) భూ కుంభకోణం ఆరోపణలపై మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. సీఎం సిద్ధరామయ్య, ఆయన భార్య పార్వతి, బావమరిది మల్లికార్జున స్వామి, ఆయనకు భూమిని అమ్మిన దేవరాజుపై సెప్టెంబర్ 27న మైసూరు లోకాయుక్త నమోదు చేసిన కేసును ఈసీ పరిగణనలోకి తీసుకున్నది. ఈ నేపథ్యంలో వారిపై ఈడీ కేసు నమోదుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసు సమాచార నివేదిక (ఈసీఐఆర్)ను దాఖలు చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ)లోని సెక్షన్లను ఈసీఐఆర్‌లో పేర్కొంది. ఈ నేపథ్యంలో నిందితులకు ఈడీ సమన్లు జారీ చేసి ప్రశ్నించడంతోపాటు వారి ఆస్తులను అటాచ్ చేసే అవకాశం ఉంది. కాగా, సీఎం సిద్ధరామయ్య భార్య పార్వతికి ఆమె సోదరుడు బహుమతిగా ఇచ్చిన భూమిని ముడా సంస్థ స్వాధీనం చేసుకున్నది. ఆ భూమికి బదులుగా కోట్ల విలువైన 14 ఎ÷-లాట్లను ఆమెకు కేటాయించింది. ఇందులో భారీగా అవినీతి, అక్రమాలు జరిగినట్లు కర్ణాటకలోని ప్రతిపక్షమైన బీజేపీ ఆరోపించింది. దీంతో సీఎం సిద్ధరామయ్యపై విచారణ జరిపేందుకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ అనుమతి ఇచ్చారు. మరోవైపు గవర్నర్ నిర్ణయాన్ని కర్ణాటక హైకోర్టు సమర్థించింది. అనంతరం లోకాయుక్త పోలీసుల విచారణకు బెంగళూరులోని ప్రత్యేక కోర్టు కూడా గత వారం ఆదేశించింది. ఈ నేపథ్యంలో సీఎం సిద్ధరామయ్య, ఆయన భార్య, బావమరిది, భూమిని అమ్మిన వ్యక్తిపై లోకాయుక్త పోలీసులు కేసు నమోదు చేశారు. దీని ఆధారంగా ఈడీ కూడా సోమవారం కేసు నమోదు చేసింది.

## నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్




**చొప్పదండి/ కరీంనగర్,సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్ )**
స్వచ్ఛతా హి సేవా 2024 లో భాగంగా నెహ్రూ యువకేంద్ర,నవతర యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.
అనంతరం నవతరం యూత్ ప్రధాన కార్యదర్శి చల్లా అనూష్ మాట్లాడుతూ స్వచ్ఛత పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి, మన ఇంటిని ఏ విధంగా అయితే పరిశుభ్రంగా ఉంచుకుంటామో అదే విధంగా దేశాన్ని పరిశుభ్రంగా ఉంచే వైపు ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించి పనిచేయాలని, ప్రతి సంవత్సరంలో 100 గంటలు ప్రతి వారానికి రెండు గంటలు శ్రమదానం చేయాలని తెలియజేస్తూ, విద్యార్థులు, యువతి యువకుల్లో స్ఫూర్తిని నింపేందుకు ఈరోజు విద్యార్థులు మరియు యువకులతో కలిసి కళాశాల ప్రాంగణంలో శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమం లో నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## మృతుని కుటుంబానికి బీమా చెక్ అందజేత

### -ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన పథకం
### -కింద రెండు లక్షల రూపాయలు అందచేత

**చొప్పదండి/ కరీంనగర్,సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్ )**
చొప్పదండి పట్టణంలోని కేడీసీసీ బ్యాంకులో అకౌంట్ కలిగిన ఆర్నకొండ గ్రామానికి చెందిన ఎల్లాల ఆది రెడ్డి ఇటీవల గుండెపోటుతో మరణించారు.ఆదిరెడ్డి కెడిసిసి బ్యాంకులో ప్రధానమంత్రి బీమా యోజన పథకం ద్వారా 436 రూపాయలు ప్రీమియం కట్టడంతో భీమా ప్రయోజనం కింద రెండు లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. అట్టి చెక్కును నామిని అయిన ఆదిరెడ్డి భార్య ఎల్లాల మంజులకు బ్యాంకు మేనేజర్ మనోజ్ కుమార్,, సూపర్వైజర్ చంద్రా రెడ్డి,అసిస్టెంట్ మేనేజర్ రాకేష్ అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో ఎఫ్ ఎల్ సి అనిల్ కుమార్, బ్యాంకు సిబ్బంది సౌజన్య, కళ్యశ్రీ, భాను, ఖాతాదారులు పాల్గొన్నారు..



# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి జీవితం ఆనందంగా గడపాలి

## పదవి విరమణ పొందిన అధికారులను సన్మానించి జ్ఞాపకాలు అందజేసిన సిపి

### అధికారులకు, సిబ్బందికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం : పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన ఎస్ఐ మరియు ఎ ఆర్ఎస్ఐ లను ఈరోజు రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు సోమవారం ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) పాల్గొని పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు పోలీసు అధికారులను వారి కుటుంబ సభ్యుల తో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.పదవీ విరమణ పొందిన లికె. పోచయ్య ఎస్ఐ, సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లి 1984 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా ఎంపికై అంచలంచలుగా ఎదిగి 40 సంవత్సరముల విధులను నిర్వర్తించడం జరిగింది.ఎ ఆర్ ఎస్ఐ కె. శ్రీనివాసులు, సి ఏ ఆర్ రామగుండంలి ,1984 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా వచ్చి అంచలంచలుగా సర్వీసులోని 40 సంవత్సరముల విధులను నిర్వర్తించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ...... గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవీ విరమణ పొందిన



తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, సుందర్ , ఏఓ అశోక్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, వామన మూర్తి, సంపత్, శ్రీనివాస్, మల్లేశం, సూపరింటెండెంట్ ఇంద్ర సేనా రెడ్డి, మనోజ్ కుమార్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కార్పొరేషన్ లో ముమ్మరంగా స్వచ్ఛత కార్యక్రమాలు








**జ్యోతి నగర్ సెప్టెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

స్వచ్ఛతా హీ సేవా -2024 లో భాగంగా సోమవారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో " వేస్ట్ టు ఆర్ట్ " వస్తువుల ప్రదర్శన , మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. చెడిపోయిన వస్తువులను వృధాగా పార వేయకుండా సృజనాత్మకతతో ఆలోచించి పనికివచ్చే ఇతర వస్తువులలాగా కళాత్మకంగా రూపొందించవచ్చని గతంలో స్వశక్తి మహిళలకు అవగాహన కల్పించగా ప్రభావితులైన కొందరు మహిళలు తయారు చేసుకువచ్చిన వాటితో నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో ప్రదర్శన ఏర్పాటు చేశారు. అలాగే గౌతమి నగర్ లోని డ్రై రీసోర్స్ సెంటర్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం , హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులు పదవీవీరమన సభ లో పాల్గొన్న గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా.



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 30 అక్షరం ప్రతినిది**

గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల లోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి పదవీవీరమన సభ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. కార్యక్రమంలో భాగంగా మహేందర్ రెడ్డి ని షాలువాతో సత్కరించిన సాయిబాబా. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రస్తుత ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి, రామస్వామి యాదవ్, దూబే రవీంద్ర ప్రసాద్ , మాజీ ఎంఈఓ వెంకటయ్య రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు శివ కుమార్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రమోషన్ వల్ల మరింత బాధ్యత పెరుగుతుంది: పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్







**జ్యోతి నగర్ సెప్టెంబర్ 30 పెద్దపల్లి జిల్లా న్యూస్**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో ఏఎస్ఐ గా పనిచేస్తూ ఎస్ఐ గా పదోన్నతి పొందిన 6 మంది అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ శ్రీనివాస్ ఐపిఎస్. అభినందించారు. సోమవారం తన కార్యాలయంలో వారికి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ గారు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, వామన మూర్తి, సంపత్, శ్రీనివాస్ లు సూపరింటెంట్స్ ఇంద్రసేనారెడ్డి, మనోజ్ కుమార్, గౌస్ , రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.

## మా సమస్య పరిష్కారించండి

### జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసిన డీలర్లు



**మెదక్ బ్యూరో, సెప్టెంబర్ 30(అక్షరం న్యూస్):**

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు సోమవారం జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్,వెల్దుర్తి మండల అధ్యక్షులు షేకులు,మెదక్ మండల అధ్యక్షులు బిక్షపతి,చిన్న శంకరంపేట్,మండల అధ్యక్షులు నర్సింలు, మాసాయిపేట్ మండల అధ్యక్షులు ముజీబ్ బాయ్, పేట మండల అధ్యక్షులు పాపయ్య చారి,కౌడిపల్లి మండల అధ్యక్షుడు శంకరయ్య చారి,నర్సాపూర్ మండల అధ్యక్షులు సుధాకర్, చేగుంట మండల అధ్యక్షుడు శ్రీనివాస్, చిలిపిచేట్ మండల అధ్యక్షుడు అంతా గౌడ్, మెదక్ పట్టణ అధ్యక్షులు అజీమ్ నాయకులు నర్సోజి, కృష్ణమూర్తి,రవి గౌడ్ నర్సింలు,రమేష్, ఆయిల్ ఇతర ఇతరులు పాల్గొన్నారు...

## ఇండ్లు లేని వారందరికి ఇండ్లు నిర్మించి ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలి....

### సీపీఎం నాయకుల డిమాండ్.




**జ్యోతి నగర్ సెప్టెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భగత్ సింగ్ కాలనీ శాఖా మహాసభ ఎం.మహాలక్ష్మి అధ్యక్షతన జరిగింది.ముందుగా సిపిఎం జెండాను వి.గీతాంజలి ఎగురవేయగ కార్యదర్శి సి హెచ్. పుష్ప నాయకులు ఏచూరి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన సభలోముఖ్య అతిథులుగా హాజరైన సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవల్లి ముత్యం రావు మాట్లాడుతూ.గత సంవత్సరం మార్చి నెలలో ఇల్లు లేని నిరుపేదలు భూ పోరాటం నిర్వహించి ఇల్లు నిర్మించుకున్నారు. అట్టి ఇండ్లకు పట్టాలు ఇస్తామని, రోడ్లు నీటి , విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారని వాటిని అమలు చేయాలని సిపిఎం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది అలాగే ఇంటి స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేశారు. ఇప్పటివరకు ప్రక్రియ ప్రారంభం కాలేదని వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇండ్లు నిర్మించుకున్న వారికి ఇంటి నెంబర్లు, ఇచ్చి పట్టాలు ఇవ్వాలని రోడ్లు మంచి నీటి విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం శాఖా కార్యదర్శి గా సి హెచ్. పుష్ప ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మహాసభలో ఏ ముత్య%శీ% రావు, ఎం రామాచారి, మీ గీతాంజలి, ఏం మహాలక్ష్మి, ఏం సరిత, పి .సారమ్మ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత...





**మహబూబాబాద్ /గార్ల /సెప్టెంబర్ 30/అక్షరం న్యూస్...**

గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ యూత్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. మహబూబాబాద్ జిల్లా,గార్ల మండలంలోని పోచారం గ్రామానికి చెందిన అల్లం ప్రవీణ్ ఇటీవలే పిడుగుపాటుకి గురై మృతి చెందారు,తన కుటుంబానికి రు.5 వేల రూపాయల ఆర్థిక సహాయం,మరియు పూమ్యతండా గ్రామానికి చెందిన నితిన్ ఇటీవలే విద్యుత్ ఘాతంతో మృతి చెందగా తన కుటుంబానికి 3 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు షైక్ యాకుబ్ పాషా,ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్యా బాబూలాల్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు అందనాల రాజీవ్ నాయుడు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుగులోత్ శ్రీను,యువజన నాయకులు పారా శ్రీశైలం, పసుపులేటి వెంకటేష్ , కోటేష్, బోడ శ్రీకాంత్,భయ్యా సురేష్,వెంకటేష్, గార్ల ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు షబీర్ ఖాన్, అఫ్జల్ బేక్, రహీం, బాబా మార్పుల్స్ , విజయ్, నరేష్ పోచారం గ్రామస్తులు, పూమ్య తండా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కమార్ రెడ్డి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి నలమాద పురుషోత్తమ్ రెడ్డి మృతి చెందగా సోమవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ దంపతులు ఉత్తంకుమార్ రెడ్డి నివాసంలో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. నిన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి మరణించగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

## రాష్ట్ర ఉద్యోగుల పెండింగ్ సమస్యలు తక్షణం పరిష్కరించాలి

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రాష్ట్ర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని జేఏసీ అధ్యక్షులు మారం జగదీశ్వర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గోదావరిఖని ఎన్టిపిసి లో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు బొంకూరు శంకర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉద్యోగ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ హాజరై మాట్లాడుతూ, ఉద్యోగులకు సంబంధించిన పలు పెండింగ్ సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించట్లేదని, 5వేల వీఆర్వో లు , అంగన్వాడిలపై పని భారం అధికమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జోనల్ వ్యవస్థ 317 జీవితం ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిపిఎస్ పెన్సన్ రద్దు చేయాలని అన్నారు. దసరా లోపు పెండింగ్ లో ఉన్న డిఏ వెంటనే ప్రకటించాలని రేవంత్ రెడ్డి సర్కార్ ను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముజీబ్, దారం శ్రీనివాస్ రెడ్డి, మేనేని సందీప్ రావు, ఈదుల ప్రవీణ్ కుమార్, దొంగరి చంద్రశేఖర్, లక్ష్మణరావు, కెపి రాజ్ కుమార్, స్వర్ణలత, రాజేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.



## టైర్ పంక్చర్.. బస్సు బోల్తా, ప్రయాణికులకు గాయాలు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) సెప్టెంబర్ 30: బెంగళూరునుంచి వరంగల్ వైపు వస్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు సోమవారం ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. జనగామ జిల్లా యశ్వంతపూర్,- నిడిగొండ మధ్య జాతీయ రహదారిపై ట్రావెల్స్ బస్సు అదుపు తప్పి పల్టీ కొట్టింది. రన్నింగ్ లో ఉన్న బస్సు టైరు పేలడంతో స్పీడ్ లో ఉన్న బస్సు ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ యాక్సిడెంట్ లో దాదాపు 20 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. పలువురు పరిస్థితి విషమంగా ఉంది. గాయాలపాలైన వారిని ఆస్పత్రికి తరలిస్తున్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సహయక చర్యలు చేపట్టారు. నేషనల్ హైవే కావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది, సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు, ఇరుక్కుపోయిన ఒకరిని జెసిబి సహాయంతో బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు

# విద్యానగర్ కాలనీలో రూ.67 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, డ్రైనేజి నిర్మాణాలకు శంకుస్థాపన.

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని.
నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే ఉపేక్షించేదిలేదు
నిర్మాణ పనులపై స్థానికులు దృష్టి సారించాలి.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి/ 30 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :**
నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న సిసి రోడ్లు, డ్రైన్లు, ఇతర అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే ఉపేక్షించేదిలేదని, ఎలాంటి లోపాలున్నా అధికారులు భాద్యత వహించాల్సివుంటుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. చుంచుపల్లి మండలపరిధిలోని విద్యానగర్ కాలనీలో రూ.67 లక్షల డిఎంఎఫ్టి నిధులతో చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైనేజి నిర్మాణాలకు సోమవారం ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ డిఎంఎఫ్టి, ఎస్డీఎఫ్, ఎన్ఆర్జిఎస్ తదితర పథకాలక్రింద విడుదలైన నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనుల శరవేగంగా కొనసాగుతున్నాయని, ఇప్పటికే డెబ్భై శాతం మేర పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిఉన్న రోడ్లు, డ్రైనజీలలకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. విద్యానగర్ పరిధిలోని చింతల చెరువు అభివృద్ధికి రూ.కోటి మంజూరయ్యాయని పనులు పూర్తయితే ముంపు సమస్య తిరుతుందన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, తహసీల్దార్ ప్రసాద్, ఎంపిడివో అశోక్ కుమార్, డి ఈ సత్యనారాయణ, ఏఈ నాగేందర్, మతిన్, స్థానికులు చీకటి కార్తిక్, మాధవరావు, కృష్ణమూర్తి, శ్రీనివాసరెడ్డి, లక్ష్మణ్, ప్రసాద్, రామకృష్ణ, రవి, బాబు, కృష్ణ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే లో జిల్లా ఎస్పీకి తమ సమస్యలను తెలుపుకున్న భాదితులు.

భాధితుల సమస్యల పట్ల విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కారించాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ 30 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:**
గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అట్టి సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు.ఈ రోజు ఇట్టి కార్యక్రమంలో మొత్తం 15 మంది భాదితులు ఎస్పీ గారిని స్వయంగా కలిసి తమ సమస్యలను తెలుపుకున్నారు.ఇందులో 04 గురు భాధితులు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో తమ ఫిర్యాదుల మేరకు నమోదైన కేసులలో జాప్యం జరగకుండా విచారణ జరిపించి తమకు న్యాయం చేకూర్చాలని కోరుతూ కేసుల వివరాలను ఎస్పీ తెలియజేసారు.ముగ్గురు భాదితులు తమ భూమికి సంభందించిన విషయంలో న్యాయం కోరుతూ ఫిర్యాదు చేశారు.ఇద్దరు భాధితులు తమ ఇండ్లలో జరిగిన దొంగతనం కేసుల విషయమై దొంగలను పట్టుకుని పోగొట్టుకున్న తమ సొత్తును తమకు అందేవిధంగా చేసి తమకు న్యాయం చేకూర్చాలని కోరారు.నలుగురు బాధితులు కుటుంబ కలహాల గురించి నమోదైన కేసుల విషయమై ఫిర్యాదు చేయడమైనది.మరో రెండు ఫిర్యాదులు తమ అసోసియేషన్స్ విషయమై కొంతమంది వ్యక్తులు అక్రమాలకు పాల్పడుతున్నారని,వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు.ఇట్టి భాధితుల విషయంలో వెంటనే విచారణ చేపట్టి భాధితులకు న్యాయం చేకూర్చాలని సంభంధిత అధికారులకు ఎస్పీ ఆదేశించారు.

# ఎమ్మెల్యే కూనంనేని సమక్షంలో 60 కుటుంబాలు సిపిఐలో చేరిక

సిపిఐలో చేరిన 'జయశంకర్ కాలని'
గ్రామాల్లో కనీస మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం 30 సెప్టెంబర్ అక్షరం న్యూస్ :**



లక్ష్మీదేవి పల్లి మండలపరిధిలోని జయశంకర్ కాలనీకి చెందిన ప్రజలు కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరారు. లోతువాగు గ్రామపంచాయతీలోని మారుమూల జయశంకర్ కాలనీని సోమవారం అయన సందర్శించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగితెలుసుకున్నారు. గ్రామ సందర్శన సందర్భంగా భూక్యా పార్వతి, శ్యామల విజయలక్ష్మి, ఎడ్ల శ్రీనివాస్, మల్లాది పుల్లయ్య, రావుల నర్సయ్య, కురసం కుమార్, ఎరువు ఎర్రయ్య తదితరుల నేతృత్వంలో కాలనీకి చెందిన 60 కుటుంబాలు కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరాయి. వీరికి ఎర్రకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ గతపాలనలో నిర్లక్ష్యానికి గురైన గ్రామాలపై ప్రత్యేక ద్రుష్టి సారించి వారికి కావాల్సిన కనీస మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామానికి త్రాగునీరు, అంతర్గరోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ వంటి సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ కావాల్సిన నిధులను వివిధ పథకాల్లో మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. జయశంకర్ కాలనీలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించేస్తామని హామీఇచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్, మండల నాయకులు లగడపాటి రమేష్, మిర్యాల రాము, ఇర్ప ఎర్రయ్య, కళ్లెం పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు ఇండ్ల దరఖాస్తు పత్రాలు ఆవిష్కరించిన రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి

- జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తాం
- టీయుడబ్ల్యూజే(ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 30/ అక్షరం న్యూస్ :**
జర్నలిస్టుల సంక్షేమానికి టీయుడబ్ల్యూజే(ఐజెయు) కట్టుబడి పని చేస్తుందని రాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో సోమవారం టియుడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జర్నలిస్టు ఇంటి స్థలాల దరఖాస్తు పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమం కోసం గత పది సంవత్సరాలుగా యూనియన్ అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ఇండ్ల స్థలాల కోసం చేపడుతున్నటువంటి విలేకరుల వివరాల సేకరణ అనంతరం నియోజకవర్గాల వారీగా లిస్టులను తయారుచేసి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి అందజేస్తామని స్పష్టం చేశారు. ఆయన నుంచి ప్రభుత్వానికి నివేదిక అందజేసేందుకు రాష్ట్ర యూనియన్ నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు. సంఘాల కతీతంగా నియోజకవర్గంలో పనిచేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల వివరాలను సేకరించాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు అసలు ఎవరు కొసరు ఎవరు అనేది తేల్చాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే అర్హులైన జర్నలిస్టులను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటి స్థలాలతో పాటు ఆరోగ్య భీమా కల్పన తదితర అంశాలపై పెద్ద ఎత్తున కసరత్తు జరుగుతుందని అన్నారు. త్వరలో జిల్లా కేంద్రంగా రాష్ట్ర స్థాయి పాత్రికేయుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి మన సమస్యలు పరిష్కరించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. ఆత్మీయ సమ్మేళనం విజయ వంతం చేయవలసిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా టియుడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి ప్రవీణ్



కుమార్, ఉపాధ్యక్షుడు కటకం సుభాష్ట్రి, కోశాధికారి సంరెడ్డి శశి పాల్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, సోలిపురం రజనీకాంత్ రెడ్డి, వర్దెల్లి దశరథ, రచ్చ శేఖర్, శ్యాం ప్రసాద్, జంగయ్య, చెప్పుల శ్రీనివాస్, మేకల రవీందర్ రెడ్డి, చెరుకు వెంకట్ స్వామి గౌడ్, మధు, రమేష్, శ్రీనివాసరావు, రాజు, మహేష్, మట్ట అశోక్ గౌడ్, రాజేంద్ర నగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, సూర్య నారాయణ, ప్రేమ్, చందు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్మారక క్రికెట్ టోర్నమెంట్ ముస్తాబు



**శంకరపట్నం కరీంనగర్/సెప్టెంబర్ 30( అక్షరం న్యూస్)**
శంకరపట్నం మండలం వంకాయగూడెం అయ్యప్ప కాలనీ గాజుల(చోటు)నందన్ అనారోగ్యంతో మృతి చెందాడు. గాజుల రమాదేవి-శ్రీనివాస్ తమ కుమారుడు తమతో లేడు అనే భాదను దిగమింగి మరో ముగ్గురికి అవయవ దానం చేసి గొప్ప మనసు చాటుకున్నారు. గాజుల నందన్ స్మారక టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను కుటుంబ సభ్యుల నిర్ణయంతో కేశవపట్నం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ మైదానాన్ని ముస్తాబు చేశారు. నియోజకవర్గ పరిధిలోని యువకులలో క్రికెట్ ప్రతిభను వెలికి తీయడానికి తన కుమారుడు పేరుపై స్మారక టోర్నమెంట్ అక్టోబర్ (2)రెండవ తేదీన నిర్వహిస్తున్నట్లు గాజుల శ్రీనివాస్ తెలిపారు. ఈ స్మారక టోర్నమెంటులో ప్రథమ బహుమతిగా రూ.20 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.10వేలు,తృతీయ బహుమతిగా రూ.5వేలు అందిస్తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. స్మారక క్రికెట్ టెన్నిస్ బాల్ టోర్నమెంట్ ఆర్గనైజర్లు సాయి,వంశీ,సాయిరాం,కుమార్,పవన్ లు మాట్లాడుతూ ఎంట్రీ ఫీజు రూ.1500 చెల్లించి టోర్నమెంట్లో పాల్గొనాలని, ప్రతి క్రీడాకారుడు ఆధార్ కార్డు తీసుకురావాలని,ప్రతి జట్టుకు పది ఓవర్లు,అంపైర్ దే తుది నిర్ణయం అని తెలిపారు.

# వెంకటేశ్వర కాలనీలో విగ్రహ ప్రతిష్ట పూజలో పాల్గొన్న వైస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 30/ అక్షరం న్యూస్ :**
వెంకటేశ్వర కాలనీలో గాయత్రి మాత ఆలయం ప్రారంభోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. వెంకటేశ్వర కాలనీలో నూతనంగా నిర్మించిన గాయత్రి మాత ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా హిందూ సంప్రదాయం ప్రకారం, వేద మంత్రాల ఘోషతో పూజలు, హెూమాలు, ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాల నడుమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మణికొండ మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ కే. నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం అక్టోబర్ 4 వ తేదీ వరకు కొనసాగుతుందని, భక్తులు ఈ పూజల్లో పాల్గొని దేవీ ఆశీస్సులను పొందాలని దేవాలయ కమిటీ మరియు ప్రజా ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ పవిత్రమైన సందర్భంగా గాయత్రి మాత ఆశీస్సుల వల్ల వెంకటేశ్వర కాలనీలో శాంతి, సంపద, సర్వ సుఖాలు నిండాలని భక్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీకాంత్ స్వామి, కౌన్సిలర్ పద్మారావు, ఆలయ కమిటీ చైర్మన్ బి. ఉపేందర్నాథ్ , రవికాంత్ రెడ్డి, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు

**కరీంనగర్/చిగురుమామిడి/సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్)**
చిగురుమామిడి మండల కేంద్రంలో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ జన్మదిన వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీఎమ్మెల్యే సతీష్ కుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్పూర్తిగా కోరుకున్నారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు ఆశించాలని కార్యకర్తలు నాయకులు అభిమానులు ఆకాంక్షించారు.రెండుసార్లు హుస్నాబాద్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, మండల నాయకులు మంకు శ్రీనివాస్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు ఆకవరంమఠం శివప్రసాద్,నాయకుల పెనుకుల తిరుపతి,బెజ్జంకి రాంబాబు,మాజీ సర్పంచులు కానుగంటి భూమిరెడ్డి,బెజ్జంకి లక్ష్మణ్,సన్నిల్ల వెంకటేష్,బోయిని శ్రీనివాస్, అన్నాడు మల్లికార్జున్ రెడ్డి, తాటికొండ సందీప్ రెడ్డి, దేశిని రాజయ్య,నాగెల్లి రాజిరెడ్డి, ఎండి సర్వర్ పాషా, పెసరి మొగిలి, బొట్ల రవి, బోయిని శంకర్,నిలుగొండ దశరథం, పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్సవాలు నిర్వహించుకునే స్థలాన్ని కాపాడాలని బండి సంజయ్ కి వినతి పత్రం



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 30(అక్షరం న్యూస్)**
వినాయక దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకునే స్థలాన్ని ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కి వినతిపత్రం సమర్పించిన జీలకుంట గ్రామస్తులు స్థానిక వివరాలకు వెళితే ఓదెల మండలం జీలకుంట గ్రామంలో గత 30 సంవత్సరాలుగా వినాయక, దుర్గామాత విగ్రహాలను స్థాపించి ఉత్సవాలు జరుపుకునే స్థలాన్ని ఇటీవల ఆకునూరి రాజయ్య ఆక్రమించుకొని ఆటంక పరుస్తున్న విషయమై గ్రామంలోని కాలనీకి చెందిన పలువురు అధికారులుకు ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదు చేశారు.ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఆటంక పరుస్తున్న వ్యక్తిపై చర్యలు గైకొనాలని కోరుతూ స్థానిక నివాసులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూగ్రామంలోని అంబేద్కర్ కాలనీ కూడలిలోని సర్వే నంబర్ 563/2 లో గత 30 సంవత్సరాలుగా రేకుల షెడ్డు వేసుకొని ఉత్సవాలను నిర్వహిస్తున్నామని ,అయితే కాలనీకి చెందిన ఆకునూరి రాజయ్య ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి తమను ఆటంక పరుస్తున్నారని ఇట్టి విషయమై స్థానిక రెవెన్యూ పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని పేర్కొన్నారు. అతను ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేయడమే కాకుండా కాలనీవాసులు స్వచ్ఛందంగా ఉత్సవాల కొరకు నిర్మించుకున్న రేకుల షెడ్డును కూల్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ,దీనిని నిరోధించడానికి చర్యలు చేపట్టవలసిందిగా వారు వినతిపత్రంలో కోరడం జరిగిందని అన్నారుజీలకుంట గ్రామం లో అంబేద్కర్ కాలనీ కూడలిలో ఉన్న ప్రభుత్వ భూమిలోఅక్రమ కట్టడాన్ని నిరోధించాలని , ప్రభుత్వ భూమిని కాపాడి సామాజిక అవసరం కోసం కాలనీవాసులు వినియోగించు కునేలా చర్యలు చేపట్టాలని కేంద్రమంత్రి బండి సంజయ్ ని తెలపడం జరిగిందని అన్నారు దానికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా దానిపై అధికరణతో మాట్లాడి చర్యలు తీసుకునే విధంగా చూస్తానని హామీ ఇచ్చారని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చర్లపల్లి రాజు గౌడ్, రౌతు జలపతి, బంగారి లింగయ్య, ధార సతీష్, ఆరెల్లి చేరాలు, బంగారి సారయ్య భోంగొని తిరుపతి గౌడ్, ధార విజేందర్ గోపగాని సతీష్ , తదితరులు ఉన్నారు..

# చెరువుభూమికబ్జాకు గురైందని ఆర్ డి ఓ కు ఫిర్యాదు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 30/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి మున్సిపల్ పరి ధిలోని 5వ వార్డు గండిమాసానిపేట మొగు ళ్ళ చెరువు భూమి ఆక్రమణకు గురైందని గ్రామస్తులు సోమవారం ఆర్ డి ఓ మన్నే ప్ర భాకర్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశా రు ఈసందర్భంగా వారుమాట్లాడుతూ చె రువు పూర్తి విస్తీర్ణం 65ఎకరాల 38 గుంట లు ఉందని ఇందులో సుమారు 15 నుండి 20 ఎకరాల వరకు భూమికబ్జాకు గురైనట్లు తెలిపారు పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి ఆక్రమణకు గురైన భూమిని గుర్తించి హద్దు లను ఏర్పాటు చేసి కబ్జాదారులపై కఠిన చ ర్యలు తీసుకోవాలని కోరినట్లు దీనిపై ఆర్డీ వో సానుకూలంగా స్పందించినట్లు వారు తె లిపారు ఈ కార్యక్రమంలో అబ్దుల్ వహీద్ వెంకటేశం శ్రవణ్ కుమార్ శంకర్ గౌడ్ తలా రి సతీష్ అట్కరిచంద్రయ్య అట్కరిబబ్లు అ ట్కరిసాయిబాబా కుచలకంటి శంకర్ నరేష్ గౌడ్ జంగశంకర్ తదితరులుపాల్గొన్నారు

# శ్రీచైతన్య మహిళా కాలేజీలో ఆకస్మిక తనిఖీలు..

శేరిలింగంపల్లి సెప్టెంబర్ 30 అక్షరం క్రైమ్ ప్రతినిధి మాదాపూర్ లోని శ్రీచైతన్య మహిళా కాలేజీలో ఆకస్మిక తనిఖీలు చేసిన తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద గత కొన్ని రోజులుగా శ్రీచైతన్య మహిళా కాలేజీలో జరుగుతున్న విద్యార్థినిలకు సంబంధించిన సమస్యలు పలు మీడియాలో రావడం తన దృష్టికి వచ్చిన నేపథ్యంలో సీరియస్ గా తీసుకున్న కమిషన్ చైర్మన్ నేరళ్ల శారద మాదాపూర్ లోని శ్రీచైతన్య కాలేజీలో ఆకస్మిక తనిఖీలు చేశారు, కాలేజీ ప్రాంగణంలోనూ విద్యార్థినిల హాస్టళ్లు మెస్ లను తనిఖీ చేసి నాసిరకమైన ఫుడ్ హాస్టల్ లలో సౌకర్యాలు సరిగా లేవని గుర్తించి కాలేజీ నిర్వాహకులపై సీరియస్ అయ్యారు, అదే విధంగా అక్కడి విద్యార్థులతో కాసేపు మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. శ్రీచైతన్య యాజమాన్యానికి సమన్లు పంపిన మహిళా కమిషన్. పిల్లల భద్రత పైన రాజీపడే ఎవ్వర్ని ఉపేక్షించేది లేదు అని ఈ సందర్భంగా తెలియచేశారు.



# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి...

ప్రత్యేక అధికారులు విద్యా, వైద్యం,శానిటేషన్,లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి...
క్రమం తప్పకుండా వసతి గృహాల సందర్శన, తనిఖీలు చేయాలి...







**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్...**
**మహబూబాబాద్/మహబూబాబాద్ /సెప్టెంబర్ 30/అక్షరం న్యూస్...**
మహబూబాబాద్ జిల్లా,కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉన్న వాటిని గుర్తించి నిజమైన పేద లబ్ధిదారులకు సహాయం చేయాలని అధికారులకు సూచించారు. ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ 14, డిఆర్డిఓ 14, ఎస్టీ వెల్ఫేర్ 9, తహసిల్దార్ మరిపెడ 8, కేసముద్రం 6, డిపిఆర్ఓ 6, ఎస్సీ కార్పొరేషన్ 5, ఆర్డీవో మహబూబాబాద్5, పోలీస్ 4, వైద్య ఆరోగ్యశాఖ 4, ఇలా తదితర విభాగాలకు చెందిన మొత్తం దరఖాస్తులు (131) అందాయని, సంబంధిత విభాగాలకు పంపడం జరిగిందని తెలిపారు. అనంతరం ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి దరఖాస్తుల పరిశీలన పరిష్కారం,

మండలాల ప్రత్యేక అధికారులతో విద్యా, వైద్యం, సానిటేషన్, వసతి గృహాలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలాల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం సానిటేషన్, వైద్యం, విద్య వసతి గృహాల తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు తనిఖీ నిర్వహించాలన్నారు. విద్యాసంస్థలలో విద్యార్థిని, విద్యార్థులకు ఉత్తమమైన బోధనలతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ప్రతి విభాగం ప్రజలకు పారదర్శకంగా వేగంగా సేవలు అందించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నర్మద, డిఆర్డిఓ మదన్మోహన్ రాజు, డిపిఓ హరిప్రసాద్, డి డబ్ల్యు ఓ వరలక్ష్మి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు తైక్వాండో అవసరం

రాబోయే కాలంలో దేశానికి శక్తివంతమైన యువతి యువకులను అందించేందుకు కరాటే అవసరం -మాస్టర్ శ్రీకాంత్





**వికారాబాద్, సెప్టెంబర్ 30,అక్షరం :**
వికారాబాద్ పట్టణంలోని అగస్త్య పాఠశాల లో సోమవారం తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ఆధ్వర్యంలో బెల్ట్ టెస్టులు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి తైక్వాండో సెక్రటరీ గోపాల కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.చిన్న తనం లోనే ఆత్మ రక్షణ కోసం అబ్బాయిలు, అమ్మాయిలకి తైక్వాండో కరాటే నేర్పవలసిన అవసరం ఉందని యాజమాన్యం తెలిపారు. తైక్వాండో వల్ల పిల్లలలో మంచి ఆత్మస్థైర్యం ఏర్పడి రాబోయే కాలంలో దేశానికి ఉత్తమమైన ,శక్తివంతమైన యువకులను తయారు చేయడానికి కరాటే అవసరం చాలా ఉంది అని తెలిపారు.విద్యార్థుల యొక్క నైపుణ్యం ఆధారంగా బెల్ట్ లను ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అగస్త్య విద్యాలయం డైరెక్టర్ బుచ్చిరెడ్డి ,కరస్పాండెంట్ సురేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ లో 6903 వేల కేసుల పరిష్కారం

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ నమోదైన 66 కేసులలో 17,01,816 నగదు రిఫండ్



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి సెప్టెంబరు 28వ తేదీన నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) ఆదేశాలు, సూచనల ప్రకారం పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు రాజీ మార్గమే రాజమార్గంగా కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి 15 రోజుల నుండి కేసులలో ఉన్న నిందితులు, కక్షిదారులకు సమాచారం అందించి వారికి అవగాహనా కల్పించి లోక్ అదాలత్ లో రామగుండం కమిషనరేట్ పరిధిలో లి6903 కేసులులి పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ప్రత్యేక అభినందనలు తెలిపారు. జాతీయ మెగా లోక్-అదాలత్ లో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన 61 సైబర్ క్రైమ్ కేసులలో మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో నమోదైన 5 కేసులలో కలిపి మొత్తం 66 కేసులలో 17,01,816 నగదు బాధితులకు ఇప్పించేందుకు గౌరవ కోర్ట్ ఆర్డర్ కాపీలను సంబంధిత బ్యాంక్ నోడల్ అధికారులకు పంపించడం జరిగింది అని సీపీ తెలిపారు.

## మియాపూర్ లో మహిళ దారుణ హత్య



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 30 అక్షరం క్రైమ్ ప్రతినిధి**
మియాపూర్ సిబిఆర్ ఎస్టేట్ లో మహిళ దారుణ హత్య ఫ్లాట్ నెంబర్ 110లో నివసిస్తున్న స్పందన (29), తాళం వేసి వున్న ఇంటిలో దూరి హత్య చేసినట్టు చెపుతున్న కుటుంబికులు, సుమారుగా ఉదయం 10 నుండి 11 గంటల మధ్య జరిగిందని అంచనా, కొద్దీ రోజులుగా భార్య భర్త ల మధ్య గొడవలు, ప్రస్తుతంలో కోర్ట్ లో విడాకుల కేసు ఉందని మియాపూర్ ఇన్స్పెక్టర్ తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని, కేసు దర్యాప్తు చేస్తున్నామని మియాపూర్ పోలీసులు వెల్లడించారు.

## మహర్షి స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

జిల్లాలో ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలి
చనిపోయిన విద్యార్థి కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా అందించాలి
కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు డిమాండ్



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -30(అక్షరం న్యూస్**
ముస్తాబాద్ మండలంలోని మహర్షి ప్రైవేటు పాఠశాలలో బస్సు టైర్ కింద పడి చనిపోయిన విద్యార్థి కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా అందించి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పూర్తిగా జిల్లా రవాణా శాఖ అధికారి జిల్లా విద్యాధికారుల నిర్లక్ష్యంతోనే మనోజ్ఞ అనే విద్యార్థి చనిపోయిందని దీనిలో అధికారుల నిర్లక్ష్య లోపం జరిగిందని అన్నారు వెంటనే మహర్షి పాఠశాల యాజమాన్యంపై కేసు నమోదు చేసి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని అన్నారు అదేవిధంగా జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి ప్రతి పాఠశాల బస్సు ఫిట్నెస్ పర్యవేక్షణ చేసి పిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశం లో కెవిపిఎస్ నాయకులు ఎం అనిల్, సుమన్ ,సాయి భరత్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ స్వామివారి పవిత్ర లడ్డూ కల్తీ హిందూత్వంపై దాడి

ఘటనపై సిట్టింగ్ జడ్జీచే విచారణ జరిపించాలి.. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి..
హిందూ వ్యతిరేకులకు బుద్ధి చెప్తాం.. విహెచ్పి రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కరరావు..



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్30 అక్షరం న్యూస్**
తిరుమల తిరుపతి దేవస్థానం అందించే స్వామివారి పవిత్ర లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వును వినియోగించడం యావత్ హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు కల్తీనెయ్యి సరఫరా చేసిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కేంద్రంలో శాంతియుత ర్యాలీ చేపట్టి జిల్లా అదనపు కలెక్టరుకు వినతిపత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా జెండా చౌరస్తా వద్ద భాస్కరరావు మాట్లాడుతూ లక్షలాదిమంది భక్తుల ధార్మిక చింతనను గాయపరచడమేనని ఘోర అపచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు ఆలయ వ్యవహారాలలో ప్రభుత్వం జోక్యం చేసుకోవడం అన్యమతస్తులను ఆలయ నిర్వహణలో అధికార స్థానాల్లో నియమించడం వల్ల ఈ ఘటన జరిగిందని అభిప్రాయపడ్డారు హిందూ వ్యతిరేకులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని తగిన బుద్ధి చెపుతామని హెచ్చరించారుసిట్టింగ్ జడ్జీచే విచారణ.. స్వామివారి లడ్డూలో జంతుకొవ్వు వినియోగిస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర నిష్పక్షపాత న్యాయ విచారణ సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో జరిపించాలని ఆయన కోరారు రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే హిందూ దేవాలయాలపై తమ నియంత్రణను నిలిపివేయాలని హిందూ సమాజమే సొంతగా ధార్మిక సంస్థలను నిర్వహించడానికి అనుమతించాలని ఆయన డిమాండ్ చేశారు.హిందుత్వాన్ని గౌరవించే వారికి హిందూ సంప్రదాయాలను అర్థం చేసుకుని గౌరవించే అంకితభావం గల వ్యక్తులచే ధార్మిక సంస్థలు నిర్వహించబడాలని ఆయన ప్రభుత్వాలకు సూచించారు దేవాలయాలు హిందూ సమాజంలోని అన్ని వర్గాల అవసరాలను తీర్చేలా చూసేందుకు ధార్మిక పరిషత్ ఏర్పాటును ప్రతిపాదిస్తున్నట్లు భాస్కరరావు తెలిపారు. శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ అమర్ నగర్ శివాజీ చౌరస్తా మెయిన్ రోడ్డు మీదుగా జెండా కమాన్ వరకు కొనసాగింది. ర్యాలీలో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ విభాగ్ కార్యదర్శి అయోధ్య రవిందర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ స్వరూప్ కిరణ్ గౌడ్ జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ సంపత్ యాదవ్ మంచాల వరప్రసాద్ జుంజుపెల్లి దిలీప్ మాతృశక్తి సంయోజిక తార ఠాగూర్ మద్దెల శ్రీను శివంగారి సతీష్ రాజం మహంత మణికంఠ చారి తదితరలు పాల్గొన్నారు.



## చేట్టుకుఉరివేసుకోని వ్యక్తి మృతి

**ములుగు జిల్లా/ గోవిందరావు పేట/ సెప్టెంబర్ 30(అక్షరం న్యూస్)**
గోవిందరావు పేట మండలం లోని లక్ష్మీపురం (గ్రామానికి చెందిన జనగం రమేష్ (40)చేట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం సాయంత్రం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఇతనికి ముగ్గురు చిన్న పిల్లలు తండ్రి ముత్తయ్య సూరక్క దంపతులకు ఏకైక కోడుకు ఒక్కడే సాయంత్రం సమయంలో పిచ్చి లేచ్చి చేట్టుకుఉరి వేసుకుని మృతి చెందినట్లు గ్రామస్తులు యువకులు తదితరులు తెలిపారు

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్లు



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్-30 అక్షరం న్యూస్**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.సోమవారం అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయం.

## రైతుల అభ్యున్నతి సింగిల్ విండో ల కృషి..

## పెద్దపల్లి ఎమ్మెల్యే. చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 30 అక్షరం న్యూస్‌బీ**

పెద్దపల్లి మండలం, అప్పన్నపేట మరియు సుల్తానాబాద్ మండలం చిన్నకాల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల 129 వ సర్వ సభ్య సమావేశం సింగిల్ విండో చైర్మన్లు చింతపండు సంపత్ గారు, దేవరనేని మోహన్ రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి సోమవారం రోజున ముఖ్య అతిథిగా హాజరై పెద్దపల్లి మండలం కనగర్తి మరియు సుల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రామాలల్లో ఆ ప్రాంత రైతుల అవసరాలకు అనుగుణంగా నూతనంగా నిర్మించిన గోదాములను తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ లిమిటెడ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావుతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతపండు సంపత్, వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు మరియు తదితర గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# వాణినికేతన్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే రాష్ట్ర పండుగ అయినటువంటి బతుకమ్మ పండుగ సంబరాలను కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వాణినికేతన్ కిడ్స్ కేర్ పాఠశాలలో ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మహిళా టీచర్లు, విద్యార్థినిలు డీజే పాటలకు అనుగుణంగా బతుకమ్మ ఆడారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ రేణుక మాట్లాడుతూ మహిళలకు ఇష్టమైన పండగలలో ముఖ్యమైన పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో బతుకమ్మ ఆటడం చాలా సంతోషంగా ఉందన్నారు.ప్రతి ఒక్కరికి వాణినికేతన్ పాఠశాల తరపున బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బతుకమ్మలను స్కూల్ సమీపంలోని కృత్రిమ నీటి సంపులో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కోట లక్ష్మారెడ్డి,ఉపాధ్యాయిని, ఉపాధ్యయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు టై బెల్ట్ పంపిణీ...



**మెదక్, బ్యూరో, హత్నూర, సెప్టెంబర్, 30( అక్షరం న్యూస్):**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని నస్తీపూర్ గ్రామంలో హత్నూర మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వరిగుంతం కృష్ణ మాట్లాడుతూ ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు గతంలో 15 ఆగస్టు రోజున మాట ఇచ్చిన ప్రకారంగా నా వంతు సహకారం విద్యార్థులకు టై బెల్ట్ పంపిణీ చేశాను గ్రామ అభివృద్ధి కోసం నేనెప్పుడూ సహకారానికి ముందుంటాను అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు గతంలో కూడా మరెన్నో సేవా కార్యక్రమాలు చేశాను ఇప్పుడు కూడా చేస్తూనే ఉంటానని ఎల్లప్పుడూ నా సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రైమరీ పాఠశాల హెచ్ఎం లోకనాథ్ పంచాయతీ సెక్రటరీ యాదయ్య గ్రామ యువకులు గ్రామపంచాయతీ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోమన్న గారి లక్ష్మి జయంతి ఘన నివాళులు...



**మెదక్, బ్యూరో,నర్సాపూర్, సెప్టెంబర్, 30( అక్షరం న్యూస్ ):**

మెదక్ జిల్లా నర్సాపూర్ లో ఘనంగా సోమన్న గారి లక్ష్మి జయంతి వేడుకలు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ సోమన్న గారి లక్ష్మి కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో అభివృద్ధికై ఎంతో ముందు ఉండి తన వంతు కృషి సేవలు అందించిన వారు మన మధ్యన లేకపోవడం చాలా బాధాకరమని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి సీనియర్ నాయకులు హబీబ్ ఖాన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రిజ్వాన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు అజ్మత్ అలీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశం పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ రషీద్ ఉదయ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ కార్మికుల జీవిత రక్షణ ప్రభుత్వ ధ్యేయం సేఫ్టీ కాటమయ్య రక్షణ కవచం శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ రమణారావు



**ఓదెల /పెద్దపల్లి సెప్టెంబర్ 30(అక్షరం న్యూస్)**



తెలంగాణ రాష్ట్రంలో గీతా కార్మికుల జీవిత రక్షణ ప్రభుత్వ ధ్యేయమని గీతా కార్మికుల సంక్షేమం కోసమే కాటమయ్య రక్షణ కవచం అని ఎలాంటి రక్షణ కవచం లేకుండా అనేక గౌడ కార్మికులు తాటి చెట్టు పై నుండి పడి మృతి వాత పడ్డారని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు ఈ సందర్భంగా..ఓదెల గ్రామంలో ఎల్లమ్మ దేవాలయం ఆవరణంలో గీతా కార్మికుల రక్షణ ఎలా ఉపయోగించాలోగౌడ కులస్తుల శిక్షణ తరగతులను ప్రారంభించారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్రేనర్ కాటమయ్య సేఫ్టీ కిట్టు ద్వారా ఎలా తాడిచెట్టు ఎక్కాలో దాని ద్వారా ఎలాంటి ఉపయోగాలు ఉంటాయో కలు గీత కార్మికులకు వివరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడన్నల కోసం ప్రతిష్టత్మాకంగా పంపిణీ చేస్తున్న కాటమయ్య సేఫ్టీ కిట్లను ఓదెల మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలోని తాటి వనంలో కల్లుగీత కార్మికులకు తాటి చెట్టు ఎక్కే కాటమయ్య రక్షణ కవచాలతో (సేఫ్టీ కిట్స్) శిక్షణ తరగతులను ఎక్సైజ్ శాఖ అధికారులతో స్థానిక నాయకులతో కలిసి శిక్షణ తరగతులు నిర్వహించుకోవడం సంతోషమని ఆ తల్లి దయవల్ల ప్రతి గీత కార్మికుడు ఆనందంగా ఉండాలని అన్నారు అదేవిధంగా తాటివనం అభివృద్ధి చేసుకోవడం కోసం గ్రామాలలో భూములు లేని గీత కార్మికులకు భూమి ఇచ్చే ఏర్పాటు చేస్తామని అదేవిధంగా కొలనురు గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఆలయానికి చుట్టూ పదారి గోడ నిర్మాణం చేపట్టాలని కోరారని దాన్ని అతి త్వరలోనే మంజూరు తీసుకొచ్చి నిర్మాణం చేస్తామని అన్నారు అదేవిధంగా కాటమయ్య రక్షణ కవచం తాటి చెట్లు ఎక్కడం కోసం సేఫ్టీగా ఉన్నాయని గౌడ సోదరులు శిక్షణ తీసుకొని చెట్లు ఎక్కాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని గౌడన్నల కోసం చక్కటి ఆలోచనతో కాటమయ్య కిట్లను అందిస్తున్నందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం గౌడన్నల కోసం తాటి చెట్లు ఎక్కే పరికరాలను పలు రాష్ట్రాల్లో అధ్యయనం చేసి ఉన్న పరికరాలను వాటి విధివిధానాలను గౌడన్నల కోసం కాటమయ్య రక్షణ కవచం ఏర్పాటుకు సహకరించిన బుర్ర వెంకటేశం కి కృతజ్ఞతలు తెలిపారు. గీత వృత్తిని నమ్ముకొని తాటి చెట్లు ఎక్కుతు చెట్టు పైననే ప్రాణాలు కోల్పోతున్న గౌడన్నల కోసం ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాలను అందించి టెక్నికల్ కిట్టు ద్వారా ప్రాణాలు కోల్పోకుండా ఉండటం జరుగుతుందని అలాగే రాష్ట్ర ప్రభుత్వం గౌడన్నల అభివృద్ధి కోసం ముందు చూపుతో ఉందని అన్నారు. ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్ ఎస్సై సత్యనారాయణ రాజు మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి అంతటి అన్నయ్య గౌడ్. మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ ఓదెల గీతా కార్మిక సంఘం అధ్యక్షులు నాగపురి రవి గౌడ్ నాయకులు చీకట్ల కొండయ్య బైరి రవి గౌడ్ గుండేటి ఐలయ్య యాదవ్ సింగిల్ డైరెక్టర్లు బొంగోని శ్రీనివాస్ గౌడ్ చింతం కుమార్ స్వామి అల్లం సతీష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపతి సదానందం గొర్ల శ్రీనివాస్ గడిగొప్పుల సంతోష్ తో పాటు ఎక్సైజ్ శాఖ సిబ్బంది మహేందర్ బీర్బల్ అనిల్ అరవింద్ ప్రేతం ట్రైనర్ జి అంజయ్య తో పాటు వివిధ మండలాల గీతా కార్మిక సంఘ నాయకులు గీత కార్మికులు పాల్గొన్నారు

# రోడ్డు పనులను పర్శిలించిన ఎమ్మెల్యే కాంతారావు



**మద్నూర్ / సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

మద్నూర్ కేంద్రంలోని పురాతన జాతీయ రహదారి కీ నూతన రోడ్డు పనులు వేగవంతంగా చేయడం జరుగుతుంది. సోమవారం రోజున ఎమ్మెల్యే కాంతారావు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రోడ్డు పనులను పర్శిలించడం జరిగింది. సంబంధిత రోడ్డు పనులు చేపట్టే వారికి ఎమ్మెల్యే కాంతారావు రోడ్డు నాణ్యతంగా వేసి మండల ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని కోరారు. నూతన నేషనల్ నాలుగు వెడల్పుల జాతీయ రహదారి వేసినప్పటి నుండి ఇప్పటి వరకు పాత జాతీయ రహదారి మద్నూర్ నుండి మీర్జాపూర్ వరకు బిటి రోడ్డు గుంతలు గుంతలు ఏర్పడి ప్రయాణికులకు అనేక ఇబ్బందులు కలుగటం తో వాహనదారులు , మద్నూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కాంతారావు దృష్టికి తీసుకోవెళ్లి బిటి రోడ్డు వేసి ప్రయాణికులకు ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యే తక్షణమే వారి యొక్క విన్నపని సంబంధిత రోడ్డు కాంట్రాక్టర్ దృష్టికి తీసుకోవెళ్లి వారం రోజుల నుండి చేపట్టుతున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు మండల వాసులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా బిటి నూతన రోడ్డు వేయడం తో మండల వాసులు ఎమ్మెల్యే కాంతారావు కు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు.

# నేత కార్మికులను ఆదుకుంటాం -మంత్రి కొండాసురేఖ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) సెప్టెంబర్ 30:**

తరతరాల నుండి కుల వృత్తులను నమ్ముకుని జీవిస్తున్న పద్మశాలిచేనేత కార్మికులు ఆకలి అప్పుల బాధలతో ఆత్మహత్య చేసుకుంటున్నారని త్వరలోనే వాటి పరిష్కారానికి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని మంత్రి కొండ సురేఖ తెలిపారు సోమవారం హైదరాబాదులోని మంత్రి నివాసంలో జనగామ జిల్లా సీనియర్ నాయకులు, పద్మశాలి సంఘం రాష్ట్ర నేత రాపోలు రామ్మూర్తి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు,చేనేత కార్మికుల పరిష్కారం వాటి అభివృద్ధి కోసం మంత్రికి వివరించడం జరిగిందని తెలిపారు కొండ సురేఖ మాట్లాడుతూ పద్మశాలి చేనేత కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంటదని త్వరలోనే పెద్దపిట్ట వేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని ఆమె తెలిపారు ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనగామ కు ప్రత్యేక స్థానం ఉందని చేనేత కార్మికుల అధికంగా ఉన్నందున వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఆమె తెలిపారు.

# గ్రామల పరిశుభ్రతకు కార్మికుల సేవాలు అమూల్యమైనవి ఎమ్మెల్యే కాంతారావు



**మద్నూర్ / సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

మద్నూర్ మండల పరిషద్ కార్యాలయ ఆవరణలో కార్మికుల కోసం ఏర్పాటు చేసిన స్వచ్ఛత హి సేవా వైద్య సేవా కార్యక్రమం లో జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు పాల్గొన్నారు. వైద్య బృందం సభ్యులు ఉమ్మడి మండలాల మల్టి పర్పస్ కార్మికులకు వైద్య సేవాలు అందించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంతారావు మాట్లాడుతూ గ్రామ లు పారిశుధ్యం పరిశుభ్రతలో గ్రామ పంచాయతీ కార్మికుల యొక్క పాత్ర ముఖ్యమైనది అని తెలిపారు. ప్రతి రోజు విధుల గుండా పరిశుభ్రత, మురికి కాలువల పరిశుభ్రత, గ్రామాలు ఆదర్శంగా పచ్చదానంగా, పరిశుభ్రత గా ఏర్పడుటలో కార్మికులు నిత్యం పనులు నిర్వహిస్తూ వారు గ్రామ ప్రజలకు సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల యొక్క ఆరోగ్య క్షేమల కోసం వైద్య కార్యక్రమాలు నిర్వహించి వారికి వైద్య సేవాలు నిర్వహించడం తో పాటు వారికీ మంచి ఆరోగ్యం కొరకు ప్రభుత్వం ద్వారా టాబ్లెట్స్ ఇచ్చి వారికి మనోధైర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్మికులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో కార్మికుల ఆరోగ్య క్షేమల కోసం వైద్య కార్యక్రమాలు నిర్వహించడం హర్ష దగ్గ విషయం అని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు కు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంతారావు, తహసీల్దార్ ముజిబ్, ఎంపీడీఓ రాణి, డి. యాల్పీ. ఓ. నాగరాజు, ఎంపీఓ వెంకట్ నర్సయ్య, వైద్య బృందం సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దరస్వర్ సాయిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌలావార్ హన్మాండ్లు , మాజీ సూసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, హన్మంత్ యాదవ్, రమేష్ వాటనల్ వార్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# మానవాళి విముక్తికి మార్క్సిజమే సరైన మార్గం

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్



**జనగామ జిల్లా/రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) సెప్టెంబర్ 30 :**

మానవాళి విముక్తికి మార్క్సిజమే సరైన మార్గమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ అన్నారు. సోమవారం మండలంలోని కుర్చపల్లి గ్రామ సిపిఎం16 శాఖ మహాసభ మంచాల మల్లేష్ అధ్యక్షతన జరగగా, అంతకుముందు సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పార్టీ పథకాన్ని ఆవిష్కరించి మహాసభను ప్రారంభించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఎండి అబ్బాస్ పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యల్ని పరిష్కరించడంలో పెట్టు బడిదారి వర్గాలు విఫలం చెందాయని అందుకే ప్రపంచ ప్రజలు ఎర్రజెండా వైపు చూస్తున్నారని ఇందుకు శ్రీలంక నిదర్శనమని వారు అన్నారు. పెట్టుబడిదారీ సమాజంలో నిరుద్యోగం దారిద్రం ఆకలి చావులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టడంలో పాలకవర్గాలు వైఫల్యం చెందారని వారన్నారు. పెట్టుబడుదారులు తను లాభాల కోసం ప్రజలను యుద్ధాల పేరుతో బలిగొంటున్నారని యుక్రెన్ లేబన్ఆన్, పాలస్తీనా దేశాలపై జరుగుతున్న దాడులు ఇందుకు నిదర్శనం అన్నారు. పాలకవర్గాలు ప్రజలపై మోయలేని భారాలు వేస్తూ ప్రజల కొనుగోలు శక్తిని దెబ్బతీస్తున్నారు అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలను పెంచడంలో శ్రద్ధ ప్రజలకు ఉపాధి కల్పించే విధంగా చూపాలన్నారు. ఎర్రజెండా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. ఆ దిశగా కుర్చపల్లి గ్రామ శాఖా పార్టీ నాయకత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీని అభివృద్ధి పరచడంలో కీలకపాత్ర పోషించాలని వారు సూచించారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కార్యదర్శిగా మూడవసారి కాసాని పుల్లయ్య ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా పులిగిల్ల నరేష్ తోటకూరి వెంకటయ్య పులిగిల్ల రాజు తోటకూరి నరేష్ మంచాల మల్లేష్ వారాల రాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పొదల నాగరాజ్,సుంచు విజేందర్, కొడపాక యాకయ్య, మునగాల రమేష్, కాసాని ఎంకన్న, మంచాల అయోధ్య,తోకల ఉప్పలయ్య, పులిగిల్ల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారుద.

## బిఆర్ ఎస్ పార్టి మైనార్టి నాయుకురాలు నూర్ జహాన్ ను పరామర్శించిన.. బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 30 (అక్షరంన్యూస్)**
57వ డివిజన్ రమణగుట్ట ప్రాంతానికి చెందిన బిఆర్ ఎస్ పార్టి మైనార్టి నాయుకురాలు నూర్ జహాన్ అనారోగ్యంతో బాదపడుతూ ఖమ్మం నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం తిసుకుంటున్న ఆమెను ఖమ్మం నగర బిఆర్ ఎస్ పార్టి నగర అధ్యక్షులు పగడాల నాగరాజు ఆసుపత్రికి వెళ్ళి నూర్ జహాన్ ని పరామర్శించి ఆమెకు ధైర్యం చెప్పి , సంబందిత డాక్టర్ ని వారి ఆరోగ్య వివరాలు తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర పార్టి ప్రచార కార్యధర్మి షేక్ షకీనా, 21వ డివిజన్ ఇన్ చార్జి షేక్ ఉస్మాన్, 57వ మైనార్టి నాయుకులు మోహిన్ పాష, చాంద్ పాష పాల్గోన్నారు.

## ఖమ్మం కమిషనరేట్లో పట్టుబడిన
### 624 కిలోల గంజాయి దహనం..



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 30 (అక్షరంన్యూస్)**
వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నేతృత్వంలో సోమవారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన, సీజ్ చేసిన 624 కిలోల ఎండు గంజాయిని అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్ పర్యవేక్షణలో పోలీస్ ఫైరింగ్ రెంజ్ మంచుకొండ అటవీ ప్రాంతంలో నిర్వీర్యం చేశారు.ఖమ్మం వన్ టౌన్ , ఖమ్మం టూ టౌన్ , ఖమ్మం త్రీ టౌన్ , నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, వేంసూరు, కల్లూరు పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 7 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసినట్లు అడిషనల్ డిసీపీ తెలిపారు. జిల్లాలో ఠాణాల్లో నిల్వ ఉన్న గంజాయి సరకును కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వీర్యం చేశామన్నారు. కార్యక్రమంలో సిఐలు ఉదయ్ కుమార్, రమేష్, జానర్ధన్, ఉస్మాన్ షారిఫ్ , కల్లూరు ఎస్సై ఇతర అధికారులు పాల్గొన్నారు.



## నీటిపారుదలశాఖ ఏఈ బదిలీ

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 30/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలో ని నాగిరెడ్డిపేట నీటిపారుదల శాఖ ఏఈ శ్రీ కాంత్ శనివారం హైదరాబాద్ కు బదిలీ పై వెళ్లారు ఆయన గత 3సంవత్సరాలుగా నా గిరెడ్డిపేటఏఈ గా విధులు నిర్వహిస్తూ ఎ ల్లారెడ్డి ఇంచార్జి ఏఈ గా అదనపు బాధ్యత లు నిర్వహించారు

## బోనకల్లు పోలీస్ స్టేషన్ ను అకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్..



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 30 (అక్షరంన్యూస్)**
ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి కేసులు నమోదు చేసి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. సోమవారం బోనకల్లు పోలీస్ స్టేషన్ పనితీరు ను పరిశీలించేందుకు అకస్మికంగా సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విధి నిర్వహణలో రోల్ క్లారిటీ వుండాలని, పోలీస్ స్టేషన్లకు వచ్చే అర్జీల విచారణ కోసం అప్పగించే భాధ్యతలను సెక్టార్ పోలీస్ అధికారులకు సిరియస్ గా తీసుకొని విచారణ చేపట్టాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని అన్నారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. ప్రతి కేసులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెంచాలని, సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా నియంత్రించేందుకు రాత్రి గస్తీ, పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు ఇటీవల వచ్చిన ఫిర్యాదులపై చేపట్టిన విచారణ నివేదికలను, రికార్డులను ఈ సందర్భంగా పరిశీలించారు.

## మండల పరిషద్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే కాంతారావు



**మద్నూర్ / సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
మద్నూర్ మండల పరిషద్ కార్యక్రమం ఆవరణలో ఏర్పార్చిన స్వచత హి సేవా కార్యక్రమం భాగంగా ఎమ్మెల్యే కాంతారావు మొక్కలను నాటారు. ఎమ్మెల్యే కాంతారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలలో మొక్కలు నాటి పర్యావరణ ప్రకృతిని పెంపోదించుకోవాలని ప్రజలను కోరారు. మొక్కలను నాటడం వలన మనకు మంచి వాతావరణం, ప్రకృతి, స్వచమైనా గాలి లభించి అనరిగ్యానికి గురి కాకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఎమ్మెల్యే కాంతారావు మొక్కలు నాటి ఆ మొక్కలకు నీరు పోయడం జరిగింది. ఈ కార్యక్రమం లో రెవిన్యూ, మండల పరిషద్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్తాబాద్ లో విషాదం.. బస్సు కింద పడి నర్సరీ విద్యార్థిని మృతి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -30(అక్షరం న్యూస్ )**
స్కూల్‌లో బతుకమ్మ వేడుకలంటే పట్టు పరికిణి వేసుకుని ఎంతో ఆనందంగా వచ్చిన మూడేళ్ల చిన్నారిని.. పాఠశాలకు తీసుకొచ్చిన వ్యాన్ చిదిమేసింది కాసేపయితే.. బతుకమ్మ ఆడుకునే అదే గ్రౌండ్‌లో.. పట్టు లంగాతో చేతిలో టిఫిన్ బాక్స్, బ్యాగ్‌తో .. ఆ చిన్నారి విగతజీవిగా పడి ఉండటం.. అందరి గుండెల్ని పిండేసింది.
రెండు రోజులైతే.. స్కూల్‌కు దసరా సెలవులు. ఈరోజు స్కూల్‌లో బతుకమ్మ పండుగ సెలెబ్రేషన్స్. పిల్లలంతా కొత్త డ్రెస్సులు వేసుకుని ఎంతో సంతోషంగా స్కూల్‌కి వచ్చారు. అందరిలాగే.. ఆ చిన్నారి కూడా పట్టు పరికిణీ వేసుకుని.. ఎంతో సంబురంగా స్కూల్‌కి వచ్చింది. "ఈరోజు స్కూల్‌లో బతుకమ్మ సెలెబ్రెషన్స్ మమ్మీ.. మంచి డ్రెస్సు వేసుకుని రమ్మంది మా మిస్." అని చెప్తే ఆ తల్లి ఎంతో మురిసిపోతూ.. పండుగ కోసమని కుట్టించిన పట్టు పరికిణి వేసి.. బుట్టబొమ్మలా తయారు చేసింది. "స్కూల్‌లో అందిరితో కలిసి మంచిగా బతుకమ్మ ఆడుకో.. వచ్చిన తర్వాత స్కూల్‌లో ఏంఏం చేశారో మొత్తం చెప్పాలి.." అంటూ ప్రేమగా ముచ్చట్లు చెప్తూ.. తనకు ఇష్టమైన టిఫిన్ చేసి.. బాక్స్ పెట్టి పంపించింది బడికి వెళ్లేందుకు బ్యాగ్ వేసుకొని అమ్మ భాయ్ అంటూ బస్సు ఎక్కి బయలుదేరింది. అంతలోనే ఆ చిన్నారిని బస్సు రూపంలో మృత్యువు కబలించడంతో కానరాని లోకానికి వెళ్లిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే, ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామానికి చెందిన భూమా రాజు వెంకటలక్ష్మి దంపతులకు గత కొన్ని సంవత్సరాలుగా పిల్లలు లేకపోవడంతో మనోజ్ఞ(5) అనే చిన్నారిని పెంచుకుంటున్నారు.
తండ్రి భూమరాజు ఉపాధి కోసం సౌదీ వెళ్లగా, తల్లి కుమార్తెను చూసుకుంటూ వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తోంది. ఈ క్రమంలోనే సోమవారం స్కూల్?కు వెళ్లిన మనోజ్ఞ స్కూల్లో బస్సు దిగింది. బస్సు వెనుక నుండి వెళుతున్న క్రమంలో డ్రైవర్ చూడకుండా రివర్స్ తీయడం తో వెనుక టైర్ల కింద పడి అక్కడిఅ క్కడే మృతిచెందింది. కుమార్తె మరణవార్త తెలుసుకున్న కుటుంబసభ్యులు పాఠశాలకు చేరుకొని చిన్నారి మృతదేహంపై పడి బోరున విలపించారు. అలానే పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. స్కూల్ ఆవరణలో పోలీసులతో వాగ్వాదం చేసుకున్నారు. తమ కూతురు ను ఈ ఏడాదే పాఠశాలలో చేర్పించామని, ఇంతలోనే ఈ దుర్ఘటన జరిగిందని తల్లి, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు అయినా ఎస్ ఎఫ్ ఐ, ఏబీవీపీ, డీ వై ఎఫ్ ఐ, ఎన్ ఎస్ యు ఐ లు పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు, విద్యార్థిని కుటుంబం కు న్యాయం చేయాలని, పాఠశాల గుర్తింపు రద్దు చేసి యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న జిల్లా విద్యా అధికారి పూర్తి వివరాలు సేకరించి నివేదిక తయారుచేసి పై అధికారులకు అందచేసారు వారు ఇచ్చే ఆదేశాల ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు పాప మృతి తో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి ఘటన స్థలానికి . ఏ ఎస్పి శేషద్రి రెడ్డి,అడిషనల్ ఎస్పీ చంద్రయ్య,డీ ఎస్పీ లు చంద్ర శేఖర్ రెడ్డి సర్వర్ ,సి ఐ మొగిలి. ఆర్ డీ ఓ, ఎల్ రమేష్, డీ ఈ ఓ రమేష్ కుమార్, అసిస్టెంట్ మోటార్ వెకిల్ ఇన్స్పెక్టర్ రజిని దేవి ఎస్ ఐ గణేష్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని అక్కడ పరిస్థితిని పరిశీలించారు. ఘటన పూర్వాపరాలు పరిశీలించి వ్యాన్ డ్రైవర్‌తో పాటు హెల్పర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ గణేష్ వివరించారు. అనంతరం ఆంబులెన్స్ లో పోస్ట్ మార్టం నిమిత్తం సిరిసిల్ల ఆసుపత్రికి పాప మృతదేహాన్ని తరలించారు

# ఖమ్మం జిల్లా వ్యవసాయ శాఖ సమావేశం..

### వ్యవసాయ విస్తరణ అధికారులు అంశాలను ఏకగ్రీవంగా తీర్మానం..ఖమ్మం జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం..



**~ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 30 (అక్షరంన్యూస్)**
సోమవారం ఖమ్మం జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారుల జెఏసి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశము నిర్వహించారు. ఈ క్రింది అంశాలను ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించారు.అజెండా అంశము 1: కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన డిజిటల్ క్రాప్ సర్వే ను తెలంగాణ రాష్ట్రంలో అమలుపలుచుట గురించి చర్చ.ర్మానము: డిజిటల్ క్రాప్ సర్వే (డిసిఎస్) చేయము అని చెప్పట్లేదు చేస్తాము. కానీ ఇది మ్యాన్ పవర్ రిక్వైర్మెంట్ తో కూడుకున్న అంశం. కాబట్టి కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అలాగే వివిధ రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధంగా తెలంగాణలో కూడా గ్రామస్థాయిలో గ్రామానికి ఒక పర్మనెంట్/తాత్కాలిక సర్వేయర్ లనీ నియమించిన తరువాతనే ఈ సర్వేను మొదలు పెట్టగలరు. మరియు అన్ని రాష్ట్రాల్లో వ్యవసాయ శాఖ చేపడుతున్నట్టుగా మానిటరింగ్ బాధ్యతలు 100% బాధ్యతతో చేపడతాం అని చర్చించి ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదించనైనది.అజెండా అంశము 2 : వ్యవసాయ శాఖలో "విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు (విఏఏ)" నియామకం గురించి చర్చ.తీర్మానము: వ్యవసాయ విస్తరణ అధికారులు రెగ్యులర్ గా చేస్తున్న 49 రకాల విధులలో గ్రామస్థాయిలో ఎటువంటి సహాయకులు లేకపోవడం వల్ల ప్రతీరోజూ ఆఫీస్ వర్క్ విషయం లో చాలా ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తున్నందున వ్యవసాయ శాఖలో గ్రామస్థాయిలో "విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ( విఏఏ) లను తక్షణమే నియమించ వలసిందిగా చర్చించి తీర్మానం ఆమోదించారు. ఈ తీర్మానాన్ని సమావేశంలో పాల్గొన్న ఏఈఓ సభ్యులందరూ ఆమోదించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సంఘ నాయకులు ఎస్కే నాగులు మీరా,శ్రీకాంత, మహేష్ ,కుమార్ రాజా సరిత, జిష్ణు,ఆఫ్రీన్, బాలకృష్ణ, వంశీ,ఆదర్శ్ ఖమ్మం జిల్లా ఏవోలు అందరు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో హైమాక్స్ లైట్లు ప్రారంభం

**కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్)**
తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు సోమవారం కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ నిధులతో నూతనంగా ఏర్పాటుచేసిన ఐమాస్ లైట్లను సింగిరెడ్డి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా గ్రామస్తులతో కలసి ప్రారంభించారు.దసరా పండుగ సందర్భంగా తమ గ్రామానికి ఎంపీ సంజయ్ వెలుగులు నింపారని కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బోనాల మోహన్ అన్నారు.ఎంపీ సంజయ్ తన నిధుల నుండి దసరా కానుకగా హైమాక్స్ లైట్లు, నిర్మాణం కోసం లక్ష రూపాయలను మంజూరు చేసినందుకు వారికి ప్రత్యేకంగా తమ గ్రామం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధ్యక్షులు అన్నాడి రమణారెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు పాశం అనిల్, కార్యవర్గం సభ్యులు పాశం సంపత్, కోమటి రుషికేశ్, బోనాల లింగయ్య, అన్నాడి నాగిరెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు టై బెల్టుల పంపిణీ




**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 30/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి మండల పరిధిలో ని మల్లాయిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యా ర్థులకు సోమవారం టై బెల్ట్ లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయుడు విశ్వనాథం మాట్లాడుతూ ఉపాధ్యాయుల కోరిక మేరకు 1980-82 ప్రభుత్వ జూనియర్ కళాశాల బ్యాచ్ కు చెందిన వారు పాఠశాలకు చెందిన ఒకటవ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు టై బెల్టులను అందజేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో నాగం చిరంజీవులు ఏ రాజ శేఖర్ చౌదరి ఎన్ మూర్తి రెహ్మాన్ తో పాటు షాకీర్ తదితరులు విద్యార్థుల తల్లిదండ్రు లు పాల్గొన్నారు ఈసందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి కి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన.. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



ఖమ్మం/వైరా సెప్టెంబర్ 30 (అక్షరంన్యూస్)
తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి ఆదివారం కన్నుమూశారు. ఆదివారం హైదరాబాద్ నందు వారి నివాసంలో పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అర్పించారు. అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి కు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారితో పాటు సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ తదితర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు...



## హైడ్రా కమిషనర్ విచారణకు హాజరు కావాలని హైకోర్టు ఆదేశాలు



**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో హైడ్రా కూల్చివేతలు సంచలనంగా మారింది. ఈరోజు (సెప్టెంబర్ 30) హైడ్రా కమిషనర్ హైకోర్టు ముందు హాజరుకావాలని కోర్టు ఆదేశించింది. కోర్టు పెండింగ్ కేసులో ఉన్న బిల్డింగులను హైడ్రా కూల్చడాన్ని హైకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. హైడ్రా ఇటీవల అమీన్‌పూర్‌లో ఓ భవనాన్ని కూల్చేసింది. ఆ బిల్డింగ్ నిర్మాణంపై హైకోర్టులో కేసు నడుస్తోంది. దీంతో కోర్టు ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుంది. కూల్చివేతకు గల వివరణ వ్యక్తిగతంగా లేదా వర్చువల్‌గా కోర్టుకు సమాధానం చెప్పాలని హైకోర్టు కోరింది. సోమవారం(నేడు) హైకోర్టు ముందు హాజరు కావాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను తెలంగాణ హైకోర్టు ఆదేశించింది.

# డీఎస్సీ.. 1:3 నిష్పత్తిలో వెరిఫికేషన్..

## 9న నియామక పత్రాలు: సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**

కేవలం 55 రోజుల్లోనే డీఎస్సీ ఫలితాలు విడుదల చేశామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.

1:3 నిష్పత్తిలో వెరిఫికేషన్ ఉంటుందని చెప్పారు. అక్టోబర్ 9న ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందజేస్తామన్నారు. గత పదేళ్లలో భారాస ప్రభుత్వం ఒకే ఒక్క డీఎస్సీ ఇచ్చిందని.. కేవలం 7వేల పోస్టులతో ఒకే నోటిఫికేషన్ విడుదల చేసిందని విమర్శించారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని.. త్వరలోనే గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. పాఠశాల ఫీజుల నియంత్రణపై త్వరలో కమిటీ వేస్తామని సీఎం తెలిపారు. టెట్ తర్వాతనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. త్వరలోనే గ్రూప్ వన్ ఫలితాలు విడుదల చేస్తామని ప్రకటించారు. ఈరోజు రాష్ట్ర సచివాలయంలో డీఎస్సీ ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇవాళ(సోమవారం) ఉదయం 11 గంటలకు విడుదల చేశారు. నిరుద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ... విద్యాశాఖ అధికారులు అతి తక్కువ సమయంలో ఉద్యోగాల భర్తీకి కృషి చేశారని అన్నారు. వారికి అభినందనలు తెలిపారు. 26ఆప్షన్ కింద డీఎస్సీ నిర్వహించామని వివరించారు. 1:3ప్రాతిపాదికన ఫలితాల ప్రకటించిన తర్వాత సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని తెలిపారు. దసరా లోపే 9అక్టోబర్ నాడు ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒకే ఒక్క నోటిఫికేషన్ వేసిందని మండిపడ్డారు.మాజీ సీఎం కేసీఆర్ కేవలం 7, 857 టీచర్లను మాత్రమే నియమించారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరి



వల్ల పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్య మీద పెట్టేది ఖర్చు కాదని తెలిపారు. పది నెలల్లోనే 11062 టీచర్ల భర్తీకి తాము కృషి చేశామని అన్నారు. ఇది తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని తెలిపారు.తమ ప్రభుత్వం వచ్చిన అనతికాలంలోనే 30వేల ఉద్యోగ పత్రాలు అందజేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. గురుకులాల గురించి కేసీఆర్ చెప్పారని..కానీ మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు.

పంచాయతీల్లో పాలన గాడి తప్పింది.. సీఎం రేవంత్‌పై కేటీఆర్ విసుర్లు.. తమ ప్రభుత్వంలో యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. వంద నియోజక వర్గాల్లో యంగ్ ఇండియా ఇంటి గ్రెటెడ్ స్కూల్స్ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పదేళ్లలో కేసీఆర్ టీచర్ల పదోన్నతులు, బదిలీలు ఎందుకు చేయలేదని నిలదీశారు. దీని వల్ల టీచర్లలో నిరాశ ఏర్పడిందని చెప్పారు. 36వేల మంది టీచర్ల బదిలీలను ఎలాంటి విమర్శలు లేకుండా తాము పూర్తి చేశామని తెలిపారు.

కేసీఆర్ హయాంలో ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోలేదని.. దాని వల్ల కొంత సమస్యలు వచ్చాయని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

## హైడ్రా దాడులపై భాజపా

# సింగిల్‌గానే ఉద్యమిస్తుంది

**కరీంనగర్ -(అక్షరంన్యూస్)**

కాళేశ్వరం పేరుతో భారాస రూ.లక్ష కోట్ల అవినీతి చేసిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.మూసీ సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.లక్షన్నర కోట్ల దోపిడీకి తెరతీసిందని ఆరోపించారు."హైడ్రా తీరుతో ప్రజలు అసహ్యించుకుంటున్నారు. గతంలో అయ్యప్ప సొసైటీ కూల్చివేత పేరుతో భారాస వసూళ్లు చేసింది. హైడ్రా పేరుతో కాంగ్రెస్ వసూళ్లకు తెరదీస్తోంది. పేదల ఇళ్లను కూలిస్తే హైడ్రాను అడ్డుకుంటాం. ప్రజలకు భాజపా ఆయుధం కాబోతోంది. వాళ్ల కోసం మా ప్రాణాలను అడ్డుపెడతాం. మా ప్రాణాలు తీశాకే.. ఇళ్ల కూల్చివేతలకు వెళ్లాలి. హైడ్రా దాడులపై భాజపా సింగిల్‌గానే ఉద్యమిస్తుంది" అని బండి సంజయ్ తెలిపారు.

**అప్పుడు బీఆర్ఎస్ అవినీతి చేస్తే .. ఇప్పుడు కాంగ్రెస్ చేస్తుంది ?: కేంద్రమంత్రి బండి సంజయ్?**

తెలంగాణలో అధికార.. ప్రతిపక్షాల చర్యలను కేంద్రహోంశాఖ మంత్రి బండి సంజయ్ తప్పు పట్టారు. బీఆర్ఎం? కాళేశ్వరం పేరుతో లక్షల కోట్ల రూపాయిలు అవినీతి చేస్తే..ప్రస్తుత ప్రభుత్వం మూసీ పేరుతో అవినీతి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం అయ్యప్ప సొసైటీ కూల్చివేత పేరుతో బీఆర్?ఎస్ వసూళ్లకు పాల్పడిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నామని.. అప్పులు తెచ్చి మూసీ ప్రక్షాళన అవసరమా అని ప్రశ్నించారు . ఇందిరమ్మ పాలన అంటే ఇదేనా అన్న కేంద్ర మంత్రి.. హైడ్రా తీరును ప్రజలు తప్పుపడతున్నారన్నారు .హైడ్రా దాడులపై బీజేపీ ఉద్యమం చేపడుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్? అన్నారు. మా ప్రాణాలు తీశాకే.. ప్రజల ఇండ్లపై దాడులు చేయాలని ఆయన అన్నారు. అవినీతికి కేరాఫ్? గా కుటుంబ వారసత్వ పార్టీలు ఉన్నాయంటూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే పార్టీలు సామాన్య కార్యకర్తలను పట్టించుకోకుండా... కుటుంబ సభ్యులకే పదవులు కట్టబెట్టారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు.



## లడ్డూ కల్తీ వ్యవహారం..

### మూడో రోజు కొనసాగుతున్న సిట్ విచారణ



**తిరుమల (అక్షరంన్యూస్)**

తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై వరుసగా మూడో రోజూ సిట్ విచారణ కొనసాగుతోంది. తితిదే పిండిమర, ప్రయోగశాలను సిట్ సభ్యులు పరిశీలించారు. తిరుమలకు వస్తున్న నెయ్యి ట్యాంకర్ల నుంచి నమూనాలను సేకరించారు. వాటిని ప్రయోగశాలకు తరలించి.. నెయ్యిని ఏ విధంగా పరీక్షస్తారన్న దానిపై లోతుగా దర్యాప్తు చేయనున్నారు. అక్కడి అధికారులను వివిధ అంశాలపై ప్రశ్నించనున్నారు. లడ్డూ తయారీలో పాల్గొంటున్న ఉద్యోగులను కూడా సిట్ అధికారులు విచారించనున్నారు.

## దసరా పండగకి ఊరెళ్తున్నారా..

## సైబరాబాద్ పోలీసులు హెచ్చరిక..




**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**

దసరా పండగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లేవారికి సైబరాబాద్ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. పండగ వేళ ఊరెళ్తే తప్పకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఇంట్లో ఎవరూ లేకుండా వెళ్లిపోతే సొమ్మును జాగ్రత్త చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సాధారణ రోజుల కంటే ఇలాంటి సందర్భాల్లో అధికంగా దొంగతనాలు జరుగుతాయని తెలిపారు. దొంగలు నిఘా పెట్టి నగదు, బంగారు నగలు ఎత్తుకెళ్తారని హెచ్చరించారు. ఇంటికి తాళాలు వేసి ఊరు వెళ్లాల్సి వస్తే తగిన ఏర్పాట్లు చేసుకున్న తర్వాతే వెళ్లాలని చెప్పారు. లేదంటే తిరిగి వచ్చే లోపు దోపిడీకి గురయ్యే అవకాశం ఉందని, విలువైన వస్తువులు ఉంటాయో లేదో గ్యారెంటీ ఉండదని చెప్పారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీసులు పలు కీలక సూచనలు చేశారు. ముఖ్య సూచనలు.."దసరా పండగ సెలవులకు ఊరు వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలి. లేదంటే ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలి. సెలవుల్లో బయటకు వెళ్తున్నప్పుడు సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సార్ ఏర్పాటు చేసుకోవడం మంచిది. మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉన్న తాళాలు అమర్చుకోవడం ఉత్తమం. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలి. కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. లేకుంటే డయల్ 100కు ఫోన్ చేయాలి. వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోవాలి. ద్విచక్రవాహనాలకు తాళాలు వేయడం మర్చిపోవద్దు. వీలైతే చక్రాలను ఇనుప గొలుసుతో లాక్ వేయడం మంచిది.నమ్మకమైన వాచ్‌మెన్లను మాత్రమే సెక్యూరిటీ గార్డులుగా నియమించుకోవాలి. ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో చూసుకుంటూ ఉండాలి. మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్తా చెదారం, వార్తా పత్రికలు, పాలప్యాకెట్లు లేకుండా చూసుకోవాలి. ఎందుకంటే అవి ఉంటే మీరు ఇంట్లో లేరనే సమాచారం దొంగలకు తెలిసిపోతుంది. వాటినీ గమనించి దుండగులు దోపిడీకి పాల్పడుతుంటారు. మెయిన్ డోర్‌కి తాళం కప్ప వేసినప్పటికీ అది కనిపించకుండా కర్టెన్స్‌తో కవర్ చేయాలి. బయటకు వెళ్లేటప్పుడు ఇంటి లోపల, బయట కొన్ని లైట్లు వేసి ఉంటే మంచిది. అలా చేస్తే ఇంట్లో మనుషులు ఉన్నారనుకుని దొంగలు రాకుండా ఉంటారు. ఇంటి చుట్టుపక్కల నమ్మకమైన ఇరుగు పొరుగు వారిని మీ ఇంటి గమనిస్తూ ఉండమని చెప్పడం మంచిది. మీ ఇంటికి వచ్చే, వెళ్లేదారులు, ఇంటి లోపల సీసీ కెమెరాలు అమర్చుకుని డీవీఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశంలో పెట్టుకోవాలి. అల్మరా, కబోర్డ్స్‌కు సంబంధించిన తాళాలు కామన్ ఏరియాలైన చెప్పుల స్టాండ్, పరుపులు, దిండ్ల కింద, అల్మరాపైన, డ్రెస్సింగ్ టేబుల్‌లో ఉంచకుండా సీక్రెట్ ఏరియాలో దాయాలి. బంగారు ఆభరణాలు వేసుకుని ఫంక్షన్లకు వెళ్లేటప్పుడు జాగ్రతలు తీసుకోవాలి. సోషల్ మీడియాలో మీరు బయటికి వెళ్లే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడం మంచిది కాదు. అలా చేస్తే ఇంట్లో లేరన్న విషయం తెలిసిపోయి దొంగలు పడే అవకాశం ఉంటుంది. కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలు నిర్వహించుకోవాలి. ఎవరిమీదైనా అనుమానం వస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 100, సైబరాబాద్ పోలీస్ కంట్రోల్ రూమ్ 9490617100 లేదా వాట్సాప్ నంబర్ 9490617444కు ఫోన్ చేయండి" అని పోలీసులు సూచించారు.

## మూసీలో ఇప్పటి వరకు ఒక్క పేదవాడి ఇల్లు కూల్చలేదు : టీ పీసీసీ చీఫ్



**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**

వరదల నివారణకే మూసీ ప్రక్షాళన చేస్తున్నామని టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గట్టిగా వర్షం పడితే హైదరాబాద్ ఎక్కడిక్కడ స్తంభిస్తుందన్నారు. హైదరాబాద్ భవిష్యత్ కోసమే తాము ముందుకెళ్తున్నామని చెప్పారు. వయోనాడ్ పరిస్థితి హైదరాబాద్ కు రావొద్దన్నారు. వరదలు వస్తే హైదరాబాద్ పరిస్థితి ఏంటని ప్రశ్నించారు మహేశ్ కుమార్ గౌడ్.గ్లోబల్ వార్మింగ్ గురించి బీఆర్ఎస్ నేతలకు ఆలోచన లేదన్నారు మహేశ్ కుమార్ గౌడ్. మూసీ ప్రక్షాళన బీఆర్ఎస్ మేనిఫేస్టోలో లేదా?..ఇపుడు బీఆర్ఎస్ నేతలు ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేయాలని చూస్తే హైడ్రా ఉందన్నారు. మూసీలో ఇప్పటి వరకు పేదల గుడిసెలు ఒక్కటి కూడా కూల్చలేదని చెప్పారు. మూసీని ప్రక్షాళన చేయాల్సిన అవసరముందన్నారు. హైడ్రను ఒక యజ్ఞంలా ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ఆక్రమణలను తొలగిస్తే తప్ప హైదరాబాద్ కు సేఫ్టీ లేదన్నారు మహేశ్ కుమార్ గౌడ్.ప్రతి పేదవాడిని అన్ని రకాలుగా ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం.. పేదోడు కష్టాల్లో ఉంటే అండగా ఉండే పార్టీ కాంగ్రెస్సేనని అన్నారు. తాము దీర్ఘకాలిక ఆలోచనలతో ముందుకెళ్తున్నామన్నారు మహేశ్ కుమార్ గౌడ్. ప్రభుత్వ చర్యలకు 90 శాతం మంది సపోర్ట్ ఉందన్నారు. హైదరాబాద్ కు పూర్వవైభవం తీసుకొస్తామన్నారు మహేశ్ కుమార్. మీ ఫాంహౌస్లు అభివృద్ధి చెందితే హైదరాబాద్ అభివృద్ధి చెందినట్టేనా అని ప్రశ్నించారు. కేటీఆర్ సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల అరాచక పాలన అందరికి తెలుసన్నారు మహేశ్ కుమార్. సోషల్ మీడియాలో బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు.

# డొమిసిలియరీ హాస్పిటలైజేషన్ ప్రయోజనాలు తెలుసా?



ఆరోగ్య బీమా పాలసీ గురించి అందరికీ తెలిసిందే. ఆసుపత్రిలో వైద్య ఖర్చులను చూసుకోవడమే కాకుండా, డే-కేర్ ట్రీట్‌మెంట్స్, ఆయుష్ ప్రయోజనాలు, మానసిక ఆరోగ్య సంరక్షణను కూడా ఆరోగ్య బీమా కవర్ చేస్తుంది. ఆరోగ్య బీమా పాలసీ అందించే మరో ముఖ్యమైన ప్రయోజనం 'డొమిసిలియరీ హాస్పిటలైజేషన్'. వైద్య పరిస్థితి కారణంగా రోగి ఆసుపత్రిలో చేరలేనప్పుడు లేదా పాలసీదారుడు ఇంట్లో చికిత్స పొందాలని వైద్యుడు సూచించినప్పుడు దీన్ని 'డొమిసిలియరీ హాస్పిటలైజేషన్' అంటారు. ఇది ఆరోగ్య బీమా అందించే ముఖ్యమైన ప్రయోజనంతో కూడిన కవరేజ్. ఈ కవరేజ్‌లో రోగికి వారి ఇంటిలోనే వైద్య చికిత్సను సూచిస్తుంది. ఆసుపత్రి పడకలు లేదా నిర్దిష్ట వైద్య పరికరాలు అందుబాటులో లేకపోవడం వల్ల బీమా చేయించుకున్న వ్యక్తి ఆసుపత్రిలో చేరలేని పరిస్థితుల్లో ఈ రకమైన కవరేజ్ ఉపయోగపడుతుంది.

### ఎవరికి ప్రయోజనం?

దీర్ఘకాలిక అనారోగ్యం కారణంగా మంచాన పడిన రోగికి నిరంతరం వైద్య సంరక్షణ అవసరం. కానీ, ఆ రోగి ఆసుపత్రిలో అడ్మిట్ కావాలంటే ఎక్కువ రోజులు ఆసుపత్రిలో ఉండాల్సి ఉంటుంది. దీనివల్ల ఆసుపత్రి గది, బెడ్ అద్దె ఖర్చులు బాగా పెరిగిపోతాయి. బీమా ఉన్నా సరే అది కూడా సరిపోకపోవచ్చు. లేదా రోగి ఆర్థిక పరిస్థితి ఎక్కువ రోజులు ఆసుపత్రిలో ఉండడానికి సహకరించకపోవచ్చు. ఇలాంటి పరిస్థితిలో డొమిసిలియరీ హాస్పిటలైజేషన్ కవర్‌తో రోగి ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం లేకుండా ఇంట్లోనే అవసరమైన వైద్య చికిత్సను పొందవచ్చు. దీర్ఘకాలిక వైద్య సంరక్షణ అవసరంతో పాటు ఆసుపత్రిలో చేరడం సౌకర్యంగా లేని రోగులకు ఈ రకమైన కవర్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. డొమిసిలియరీ హాస్పిటలైజేషన్ కవర్‌లో నర్సింగ్ కేర్, మెడికల్ ఎక్విప్‌మెంట్, ఇంటిలో రోగికి చికిత్స కోసం అవసరమైన మందులు వంటి వైద్య ఖర్చులు కవర్ అవుతాయి. ఇంటెన్సివ్ కేర్ లేకుండా వైద్య సహాయం అవసరమైన రోగులకు ఇది మెరుగైన ఆప్షన్ అని చెప్పవచ్చు.

### ఇది ఎలా పనిచేస్తుంది?

వైద్యుడిని సంప్రదించిన తర్వాత రోగి వైద్య చికిత్సకు అవసరమయ్యే విధానాలను/పద్ధతులను డాక్టర్ అంచనా వేస్తారు. అతడి పరిస్థితికి సంబంధించిన స్వభావం, తీవ్రత ఆధారంగా రోగి డొమిసిలియరీ హాస్పిటలైజేషన్‌కు అర్హుడో, కాదో డాక్టర్ నిర్ణయిస్తారు. ఇంటి వద్దే చికిత్స అవసరమని భావిస్తే.. రోగికి చికిత్సలో భాగంగా ఆక్సిజన్ సిలిండర్లు, నెబ్యులైజర్లు మొదలైన అవసరమైన వైద్య పరికరాలు ఇంటి వద్ద అమర్చుతారు. అవసరమైతే ఒక నర్సు లేదా సంరక్షకుడిని ఆసుపత్రి నియమిస్తుంది. వారు రోగి ఇంటి వద్ద ఉండి అవసరమైన వైద్య సంరక్షణను అందిస్తూ, పేషెంట్‌కు సంబంధించిన పురోగతిని పర్యవేక్షిస్తూ, దాన్ని వైద్యుడికి నివేదిస్తారు. చికిత్స పూర్తయితే తదుపరి కార్యచరణకు ఫాలో-అప్ కోసం వైద్యుడిని సంప్రదిస్తారు.

### ప్రయోజనాలు

డొమిసిలియరీ హాస్పిటలైజేషన్‌తో అనేక ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయి. ముఖ్యంగా ఇది చాలా తక్కువ ఖర్చుతో కూడుకున్నది. ఆసుపత్రి గది అద్దెలు ఇందులో ఉండవు. రోగి వారి సొంతింటిలో సౌకర్యంగా వైద్య సంరక్షణను పొందొచ్చు. తరచూ కదులుతూ ఉంటే ఇబ్బంది పడేవారికి లేదా దీర్ఘకాలిక అనారోగ్యాలు ఉన్నవారికి ప్రత్యేకంగా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇంటిలో ఉండే సొంత కుటుంబ సభ్యుల తోడ్పాటుతో వైద్య సేవలు పొందడం వల్ల రోగి వేగంగా కొలుకునే అవకాశముంది. ఆసుపత్రిలో సహజంగా ఉండే ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా ఇంటి వాతావరణం రోగిని కాపాడుతుంది. క్యాష్‌లెస్ హాస్పిటలైజేషన్, రీయింబర్స్‌మెంట్ రెండింటికీ సంబంధించిన క్లెయిం ప్రక్రియ ఈ బీమాలో ఉంటుంది.

### మినహాయింపులు

డొమిసిలియరీ హాస్పిటలైజేషన్.. బీమా పాలసీని పొందే ముందు ఉన్న అనారోగ్యాలను కవర్ చేయకపోవచ్చు. వెయిటింగ్ పీరియడ్ వర్తిస్తుంది. ప్రయోగాత్మక లేదా నిరూపితం కాని వైద్య చికిత్సలు డొమిసిలియరీ హాస్పిటలైజేషన్ కవరేజ్ కింద మినహాయింపులకు లోబడి ఉండవచ్చు. కాస్మెటిక్ సర్జరీ, వంధ్యత్వ చికిత్సలు, బరువు తగ్గించే శస్త్ర చికిత్స వంటి అనేక వైద్య విధానాలు, చికిత్సలు సాధారణంగా కవర్ అవ్వవు. దేశం వెలుపల పొందిన ఏదైనా వైద్య చికిత్సకు రీయింబర్స్‌మెంట్ ఉండదు. ఆమోదం లేని ప్రిస్క్రిప్షన్ ఔషధాలు ఈ కవరేజ్ నుంచి మినహాయింపు ఉంటుంది. ఉద్దేశపూర్వకంగా చేసుకున్న గాయాలను కవర్ చేయదు. మాదకద్రవ్య దుర్వినియోగం లేదా వ్యసనానికి సంబంధించిన చికిత్స కోసం కవరేజీని అందించకపోవచ్చు. మానసిక అనారోగ్యానికి సంబంధించిన చికిత్సకు కూడా కవరేజ్ ఉండదు. బ్రాంకైటిస్, మూర్ఛ రోగం, అస్తమా, దగ్గు, జలుబు లేదా ఇన్‌ఫ్లూయెంజా, డయాబెటీస్, దీర్ఘకాలిక నెఫ్రిటిస్, విరేచనాలు, గ్యాస్ట్రో-ఎంటెరిటీస్, కీళ్లనొప్పులు, రుమాటిజం, రక్తపోటు, టాన్సిలిటిస్ మొదలైన రోగాలకు డొమిసిలియరీ హాస్పిటలైజేషన్ కవరేజ్ ఉండదు. ఆయుర్వేదం, హోమియోపతి చికిత్సలకు కూడా కవరేజ్ ఉండదు. చికిత్సకు సిద్ధమయిన ప్రతి రోగికీ డొమిసిలియరీ హాస్పిటలైజేషన్ సాధ్యం కాదు. రోగి ఆసుపత్రిలో బెడ్‌ను పొందలేకపోయాడని లేదా అలాంటి పరిస్థితులు లేవని రోగి నిరూపించాలి. అర్హత ఉన్న రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్ ద్వారా రాతపూర్వకంగా సిఫార్సు తప్పనిసరి. కరోనా కవచ్ మెడికల్ ఇన్సూరెన్స్‌కు సంబంధించిన చికిత్సను ఇది కవర్ చేస్తుంది. డొమిసిలియరీ చికిత్సను పొందేందుకు, బీమా చేసిన వ్యక్తి కనీసం మూడు రోజుల పాటు ఇంటిని ఆధారంగా చేసుకుని చికిత్స పొందవలసి ఉంటుంది. ఈ బీమా సౌకర్యం అన్ని బీమా సంస్థలు సమగ్ర కవరేజీలో భాగంగా ఇవ్వకపోవచ్చు. అలాంటప్పుడు అదనపు ప్రీమియంతో రైడర్‌గా తీసుకోవాలి. ఖర్చులను క్లెయిం చేస్తున్నప్పుడు, అవసరమైన అన్ని చికిత్స బిల్లులు, డాక్టర్ ప్రిస్క్రిప్షన్లను భద్రపరచుకోవాలి. మీ బీమా సంస్థ.. రోగికి సంబంధించిన డాక్యుమెంట్స్ అడిగినప్పుడు వెంటనే అందించవచ్చు.

# చాట్‌జీపీటీలో కొత్త ఫీచర్.. ఇకపై సమాధానాలు వినొచ్చు



ప్రముఖ కృత్రిమ మేధ చాట్‌బాట్ చాట్‌జీపీటీ ప్లాట్‌ఫామ్‌లో ఓపెన్‌ఏఐ మరో ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. 'రీడ్ ఏ లౌడ్' పేరిట వచ్చిన ఈ ఫీచర్ సమాధానాలను బయటకు పెద్దగా చదువుతుంది. ఫోన్ చూసి టెక్స్ట్ చదవలేని పరిస్థితిలో ఉన్నప్పుడు ఇది ఉపయోగకరంగా ఉంటుంది. వెబ్ వెర్షన్‌తో పాటు ఐఓఎస్, ఆండ్రాయిడ్ యాప్స్‌లోనూ ఇది అందుబాటులోకి వచ్చింది. 'రీడ్ ఏ లౌడ్' ఫీచర్ జీపీటీ-4, జీపీటీ-3.5 మోడళ్లలోనూ పనిచేస్తుంది. మొత్తం 37 భాషల్లోని టెక్స్ట్‌ను ఇది చదవగలదు. భాషను తనకు తానే గుర్తించగలుగుతుంది. మొబైల్ యాప్‌లలో టెక్స్ట్‌పై క్లిక్ చేసి పట్టుకుంటే ఆప్షన్స్‌లో 'రీడ్ ఏ లౌడ్' ఆప్షన్ కనిపిస్తుంది. దాన్ని ఎంపిక చేసుకుంటే ఫీచర్ యాక్టివేట్ అవుతుంది. వెబ్‌వెర్షన్‌లో చాట్‌జీపీటీ ఇచ్చే సమాధానం కింద స్పీకర్ గుర్తు కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేస్తే సరిపోతుంది. చాట్‌జీపీటీ వాడుకను మరింత సులభంగా మార్చటంలో భాగంగా ఓపెన్‌ఏఐ అనేక ఫీచర్లను తీసుకొస్తోంది. ఇప్పటికే వాయిస్‌తో కమాండ్లను ఇచ్చే ఆప్షన్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. దీంతో టైపింగ్ రానివారు సైతం ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకోవచ్చు. తాజాగా వచ్చిన 'రీడ్ ఏ లౌడ్'తో వాటిని వినవచ్చు. ఇతర ఏఐ మోడళ్లు సైతం క్రమంగా ఈతరహా ఫీచర్లను తీసుకొస్తున్నాయి.

# డెలివరీ తర్వాత.. ఫిట్‌గా ఉండాలంటే..

క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల అటు శారీరకంగా.. ఇటు మానసికంగా.. ఫిట్‌గా తయారుకావచ్చన్న సంగతి తెలిసిందే. అయితే..ప్రసవానంతరం కూడా సరైన ఎక్సర్‌సైజ్ ప్రారంభిస్తే మళ్లీ ఫిట్‌గా తయారయ్యే అవకాశం ఉంది. ఈక్రమంలో బిడ్డ పుట్టిన తర్వాత వ్యాయామాలు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం..

### వైద్య సలహా తప్పనిసరి!

బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత కొందరు మహిళలు అవగాహనా లోపంతో వాళ్లిష్ట ప్రకారం, వాళ్లకు ఇష్టమొచ్చిన వ్యాయామాలు చేస్తుంటారు. దీనివల్ల వివిధ ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అందుకే ప్రసవానంతరం వ్యాయామం మొదలుపెట్టాలనుకుంటే మాత్రం.. ఎప్పుడు మొదలుపెట్టాలి? ఏయే వ్యాయామాలు చేయాలి? ఎంతసేపు చేయాలి? తదితర విషయాల్లో డాక్టర్ సలహా తీసుకోవడం తప్పనిసరి.ప్రయోజనాలు.. ప్రెగ్నెన్సీ సమయంలో చాలామంది మహిళలు బరువు పెరగడం సహజం. కాబట్టి వ్యాయామం వల్ల శరీరంలోని క్యాలరీలు తగ్గి తద్వారా బరువు తగ్గే అవకాశం ఉంది. ప్రసవానంతరం శరీరంలోని అవయవాలు కాస్త బలహీనంగా, సెన్సిటివ్‌గా తయారవుతాయి. కాబట్టి బరువులెత్తడం, వేగంగా చేసే పనులు.. మొదలైనవి చేయకపోవడం మంచిది. అలాగే బిడ్డ పుట్టిన తర్వాత ఫిట్‌గా తయారవడానికి వాకింగ్ చేయడం మాత్రం మరచిపోవద్దు. వాకింగ్ చేసేటప్పుడు కాస్త వంగినట్లుగా కాకుండా నిటారుగా నడవాలి. ప్రసవానంతరం చాలామంది మహిళల్లో శక్తిస్థాయులు తగ్గిపోతాయి. ఫలితంగా నీరసపడిపోతారు. మళ్లీ వారి శరీరానికి శక్తి అందాలంటే వ్యాయామం చేయడం తప్పనిసరి. తల్లయిన తర్వాత కొందరు మహిళలు పలు రకాల కారణాల వల్ల ఒత్తిడికి గురవుతుంటారు. ఏదో తెలియని భయంతో ఉంటారు. వ్యాయామం చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారై ఆయా సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే అటు శారీరకంగానూ.. ఇటు మానసికంగానూ ప్రశాంతత చేకూరుతుంది. వ్యాయామం వల్ల రాత్రుళ్లు నిద్ర బాగా పట్టే అవకాశమూ ఉంది. ప్రసవానంతరం కొంతమంది మహిళల్లో నడుంనొప్పి, కాళ్లనొప్పులు.. వంటివి వస్తాయి. అలాంటప్పుడు వ్యాయామమే ఈ సమస్యలకు తగిన పరిష్కారం చూపుతుంది.అయితే ముందు చెప్పుకున్నట్లుగా.. ప్రసవానంతరం వ్యాయామాలు ఎప్పుడు ప్రారంభించాలిబీ ఎలాంటి వ్యాయామం ఎంతసేపు చేయాలన్న విషయంలో మాత్రం వైద్యుని సంప్రదించిన తర్వాత మాత్రమే నిర్ణయం తీసుకోవాలి.



# తాటి బెల్లం ప్రయోజనాలు తెలిస్తే, మీరు అస్సలు వదలరు!



పోషకవిలువలు పుష్కలంగా ఉండే తాటిబెల్లాన్ని చక్కెరకు ప్రత్యామ్నాయంగా వాడొచ్చు అంటున్నారు నిపుణులు. నెలసరి సమస్యలుసహా పలురకాల అనారోగ్యాలను దూరం చేసి, ఆరోగ్యకరమైన ప్రయోజ నాలెన్నో ఇస్తుందని సూచిస్తున్నారు. తాటిబెల్లం లోని ఖనిజలవణాలు చక్కెరతో పోలిస్తే 60 రెట్లు ఎక్కువ. కాబట్టి.. టీ, కాఫీ, పండ్లరసాలకు ఈ బెల్లాన్ని వినియోగించొచ్చు. జీర్ణక్రియ ఎంజైమ్‌ల ను ఉత్తేజపరిచి అజీర్తిని దూరం చేస్తుంది. శరీరం నుంచి వ్యర్థాలను బయటకు పంపి ఆరోగ్యాన్ని పరిరక్షిస్తుంది. ఇందులోని పీచు మలబద్ధకాన్ని దూరం చేస్తుంది.

ఇందులోని ఇనుము, మెగ్నీషియం రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయులను పెంచుతాయి. దీంతో రక్తహీనత ఉండదు. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్ నుంచి చర్మాన్ని కాపాడతాయి. ఎక్కువ మోతాదులో ఉండే కాల్షియం, పొటాషియం, భాస్వరం ఎముకల బలహీనత నుంచి రక్షిస్తాయి. నెలసరి, అధిక బరువు సమస్యలకు చెక్ పెడుతుంది. మైగ్రేన్ వచ్చినప్పుడు నోట్లో చెంచా బెల్లం పొడి వేసి చప్పరిస్తే ఉపశమనం కలుగుతుంది. వేసవి వేడి నుంచి శరీరాన్ని చల్లబరుస్తుంది. పొడిదగ్గు, జలుబు వంటివాటికి ఇది ఔషధంలా పనిచేస్తుంది. గోరువెచ్చని కప్పు పాలల్లో చెంచా తాటిబెల్లం పొడి, పావుచెంచా మిరియాలపొడి కలిపి తీసుకుంటే ఉపశమనం కలుగుతుంది. జలుబు వల్ల చేరిన శ్లేష్మాన్ని తొలగించి, ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరుస్తుంది. ఆస్తమాకీ దూరంగా ఉండొచ్చు.



# పీసీఓఎస్ నుంచి ఉపశమనం..

జీవనశైలి మార్పులూ, ఇతరత్రా కారణాలతో... పాలిసిస్టిక్ ఒవేరియన్ సింద్రోమ్(పీసీఓఎస్) బారిన పడుతోన్న మహిళల సంఖ్య ఎక్కువే.దీనికి పరిష్కారంగా మందులు వాడటం, వ్యాయామం చేయడమే కాదు...ఆహారంలోనూ తగినన్ని మార్పులు చేసుకోవాలని సూచిస్తున్నారు వైద్యులు.మెంతులను.. రక్తంలో చక్కెరస్థాయులను అదుపులో ఉంచి ఇన్సులిన్‌ను క్రమం తప్పకుండా చూస్తాయివి. కొలెస్ట్రాల్‌నూ తగ్గిస్తాయి. రోజూ పావుకప్పు గోరువెచ్చని నీటిలో చిటికెడు మెంతిపిండి కలిపి తాగితే చాలు.రాగులు.. గ్లూటెన్ ఫ్రీగా పిలిచే రాగుల్లో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఈ పిండితో చేసే రోటీ, దోశ, జావ వంటివి రోజూ తినొచ్చు.పచ్చగా.. ముదురాకుపచ్చని ఆకుకూరల్లో పీచు ఎక్కువగా, కెలోరీలు తక్కువగా ఉండటంతో అధికబరువు సమస్య అదుపులో ఉంటుంది. బి విటమిన్, ఫోలేట్ పుష్కలంగా ఉంటాయి. ఫలితంగా శరీరంలో ఇన్సులిన్ సమన్వయం అవుతుంది. జుట్టు రాలడం తగ్గుతుంది,అవిసెలు... పీచు, ఒమేగా-3 నిండుగా ఉండే ఈ విత్తనాలు యాండ్రోజన్ స్థాయులను తగ్గిస్తాయి. పీసీఓఎస్ సమస్యను అదుపులో ఉంచుతాయి.ఇవే కాదు... చిలగడ దుంపలు, బాదం, గుమ్మడి విత్తనాలు, చిక్కుడు, శనగలు, అవకాడో వంటివాటినీ వారానికి కనీసం రెండు మూడు సార్లైనా తీసుకోవాలి.

# సూపర్ స్టార్ నుండి అరుదైన గిఫ్ట్ పొందిన మిల్కీ బ్యూటీ



మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చి చాలా కాలం అయ్యింది. కెరీర్ ఆరంభం లో కాస్త ఒడిదొడుకులు ఎదుర్కొన్నా కూడా హ్యాపీ డేస్ నుండి ఈ అమ్మడి యొక్క కెరీర్ పూర్తిగా మారి పోయింది. వరుస గా సినిమాలు చేస్తూ టాలీవుడ్ లోని దాదాపు అందరు హీరో లతో సినిమాలు చేసే అవకాశం దక్కించుకున్న విషయం తెల్సిందే.కేవలం తెలుగు సినిమా ల్లోనే కాకుండా ఇతర భాషల్లో కూడా ఈమె ఎన్నో సినిమాల్లో నటించింది. ఈ మధ్య కాలంలో యంగ్ స్టార్ హీరోలు తమన్నా వైపు చూడటం లేదు. అయినా కూడా తగ్గకుండా సీనియర్ హీరో లతో కూడా నటిస్తూ బిజీ గా ఉంది. తెలుగు లో భోళా శంకర్ సినిమా లో నటించిన ఈ అమ్మడు తమిళం లో సూపర్ స్టార్ రజినీకాంత్ కు జోడీ గా జైలర్ సినిమా లో నటించిన విషయం తెల్సిందే.ఇటీవలే రజినీకాంత్ జైలర్ షూటింగ్ ను మిల్కీ బ్యూటీ పూర్తి చేసుకుంది. సాధారణంగా రజినీకాంత్ తన సినిమా లో నటించిన వారికి రాఘవేంద్ర స్వామి విగ్రహంను బహుమానంగా ఇస్తాడు. తమన్నా కు రాఘవేంద్ర స్వామి విగ్రహం తో పాటు ఒక ఆధ్యాత్మిక పుస్తకం ను కూడా అందించడం జరిగిందట.తాజాగా సోషల్ మీడియా ద్వారా మిల్కీ బ్యూటీ తమన్నా ఆ విషయాన్ని చెప్పుకొచ్చింది. రజినీకాంత్ సర్ తన కు ఇచ్చిన ఒక పుస్తకం అత్యంత ఉపయోగదాయం అన్నట్లుగా చెప్పుకొచ్చింది. అంతే కాకుండా ఆ పుస్తకం అందుకున్నందుకు అదృష్టవంతురాలి గా భావిస్తున్నట్లుగా కూడా పేర్కొంది.మొత్తానికి రజినీకాంత్ వంటి సూపర్ స్టార్ చేతుల మీదు గా అరుదైన గిఫ్ట్ ను అందుకున్న మిల్కీ బ్యూటీ చాలా లక్కీ అంటూ అభిమానులు కూడా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ అమ్మడు నటించిన భోళా శంకర్ మరియు జైలర్ సినిమాలు ఒక్క రోజు తేడా తో ఆగస్టు లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే.

# కంగన లాంటి మనస్తత్వమే.. కానీ మౌనంగా భరిస్తోన్న హీరోయిన్!

బాలీవుడ్ క్వీన్..డేరింగ్ అండ్ డ్యాషింగ్ గాళ్ కంగనా రనౌత్ ముక్కుసూటి వ్యవహారం గురించి చెప్పాల్సిన పనిలేదు. వివాదం మొదలైన తర్వాత అమ్మడు ఎవరినైనా టార్గెట్ చేసిందంటే? వాళ్ల అంతు చూసే వరకూ వదిలిపెట్టదు. వ్యవహారం ఎంత దూరం వెళ్లినా తగ్గే ప్రశక్తే ఉండదు. సంగతేంటే తేలో వరకూ విడిచి పెట్టదు. ప్రత్యర్ధి ఎంతటి శక్తివంతమైన వారైనా సరే కంగన బాణాలు సంధిస్తూనే ఉంటుంది.కంగన ఈ తరహా తిరుగు బావుటా అనుభవాల నుంచే మొదలైంది. జీవితంలో తాను ఎదుర్కొన్న సమస్యలు ... విమర్శలు ...గుణపాఠాలు..వివక్ష నుంచే కంగనలో రెవెల్యూషన్ మొదలైది. ప్రేమలో విఫలమైన తర్వాత దాని జోలికే వెళ్లడం మానేసింది. ఇలా కంగనలా జీవించాలని ఎంతో మంది హీరోయిన్లు అనుకుంటున్నారు. కానీ అది సాధ్యం కానిది.ఆమెలా ఓపెన్ గా ఉండలేని మనస్తత్వాలెన్నో ఉన్నాయి. అందుకే అలాటి వారెందరికో స్ఫూర్తిగా నిలుస్తుంది. తాజాగా కోలీవుడ్ హాట్ బ్యూటీ ఆండ్రియా జెర్మెనియా కూడా కంగనలాంటి మనస్థత్వమే అని ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 20 ఏళ్ల వయసులో అమ్మడు ప్రేమించిన వాడి చేతిలో మోసపోయింది. అదే తొలి ప్రేమ చివరి ప్రేమగా మార్చుకుంది. ఇండస్ట్రీలోకి వచ్చి గాయనిగా పరిచయమైన క్రమంలో ఎన్నో చేదు సంఘటనలు ఎదురయ్యాయి. అన్నింటని ధైర్యంగా ఎదుర్కొని చివరికి స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. గాయనిగా అమ్మడి ప్రయాణం నుంచి నటిగా ఎదిగేంత వరకూ ఎన్నో ఒత్తిళ్లు ఎదుర్కొందిట. అన్నింటిని పట్టికింద బిగించి తనని తాను ఆవిష్కరించుకుంది. ఇక తన జీవితంలో ప్రేమ..పెళ్లి అనే మాటలకు తావు ఇవ్వకుండా లైఫ్ ని డిజైన్ చేసుకుందిట.కంగనలా ఎన్నో సార్లు మీడియా ముందుకొచ్చి ఫైర్ అవ్వాలనుకుందిట. కానీ అరిచి సాధించేది? ఏముందని మౌనంగానే ఉండిపోయినట్లు కోలీవుడ్ మీడియాలో ప్రచారం సాగుతోంది. ఉన్నంత కాలం సంతోషంగా ఉండాలి. ఆ తర్వాత జీవితం ఏమైతే ఏముందిలే? అని భావనలోకి వచ్చేస్తు ందిట. కానీ అమ్మడి వైఖరి చూస్తుంటే ఇండస్ట్రీ వదిలే క్రమంలో బ్లాస్ట్ అయినా ఆశ్చర్యపోనవసరం లేదన్న మాట గట్టిగానే వినిపిస్తుంది. ప్రస్తుతం ఆండ్రియో నటిగా బిజీగా ఉన్న సంగతి తెలిసిందే.





# సమంతకి స్టార్ ఆఫర్లు రావట్లేదా..?

ఏమాయ చేసావె సినిమా నుంచి సౌత్ ఆడియన్స్ ను ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ ని మాయ చేస్తూనే ఉంది సమంత. ఒక హీరోయిన్ గా తన కెరీర్ పీక్స్ లో ఉన్న టైం లోనే హీరో ని పెళ్లాడటం రెండు మూడేళ్లు అయ్యేలోగా అతని తో డైవర్స్ అవడం సమంత కెరీర్ ని రిస్క్ లో పడేసింది.ఎలాగోలా కొద్దిగా గ్యాప్ ఇచ్చి తిరిగి సినిమాల్లో బిజీ అయ్యేలో గా మయోసైటిస్ అనే వ్యాధి వల్ల కొన్నాళ్లు బాధపడింది. అయినా కూడా వచ్చిన అవకాశాల ను వదలకుండా చేస్తూ వస్తుంది సమంత. తెలుగు లో ప్రయోగాత్మక సినిమాలు చేయాలని ఫిక్స్ అయిన సాం శాకుంతలం రిజల్ట్ షాక్ ఇవ్వడంతో ఆలోచనలో పడింది.మరోపక్క బాలీవుడ్ లో సమంత కు వరుస అవకాశాలు వస్తున్నాయి. ఆల్రెడీ అక్కడ వెబ్ సీరీస్ సినిమాలు సైన్ చేసిన సమంత తనని ఇంతగా ఆదరించిన తెలుగు ఆడియన్స్ ని మిస్ చేసుకోవాలని అనుకోవట్లేదు. అందుకే సమంత తెలుగు లో కూడా కొనసాగించాలని అనుకుంటుంది.కానీ అమ్మడికి ఇక్కడ సరైన ఆఫర్లు రావట్లేదు. అసలు స్టార్ హీరోలైతే సమంత ని అసలు పట్టించుకోవట్లేదని తెలుస్తుంది. దర్శక నిర్మాతలు ఎవరైనా సమంత ని రిఫర్ చేసినా నో నో అనేస్తున్నారట. సమంత ఏం చేసినా సరే అదో నెగటివిటీ ఏర్పడేలా చేస్తుంది. అది తన తప్పు కాకపోయినా సరే ఆమె ని టార్గెట్ చేస్తూ వస్తున్నారు.అందుకే స్టార్ హీరోల సినిమాల్లో సమంత కి తీసుకోవడానికి ఆలోచిస్తున్నారు. అయితే సమంత మాత్రం ఎవరు అవకాశం ఇచ్చినా ఇవ్వకపోయినా తన మార్క్ సినిమా లతో అలరించాలని ఫిక్స్ అయ్యింది. అంతేకాదు యువ హీరోల సినిమాల్లో నటించి తన సత్తా చాటాలని చూస్తుంది.ఇప్పటికే సిద్ధు జొన్నలగడ్డ సినిమా కు సమంత సైన్ చేసినట్టు తెలుస్తుంది. ఈ సినిమా ను నందిని రెడ్డి డైరెక్ట్ చేస్తున్నారు. డీజే టిల్లు తో సూపర్ క్రేజ్ తెచ్చుకున్న సిద్ధు వరుస ఛాన్స్ లు అందుకుంటున్నాడు. ఇప్పుడు ఏకంగా సమంత తో జత కడుతున్నాడు. ఇదేకాదు సమంత మరో యంగ్ హీరో సినిమా లో కూడా నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తుంది. యంగ్ హీరోల తో నటిస్తూ కెరీర్ మళ్లీ కొత్తగా మొదలు పెట్టిన ఫీలింగ్ కొనసాగించాలని అనుకుంటుంది సమంత. మరి సమంత ఈ కొత్త నిర్ణయం ఆమె కెరీర్ ని ఎలా తీసుకెళ్తుంది అన్నది చూడాలి. నందిని రెడ్డి తో సమంత ఆల్రెడీ జబర్దస్త్ ఓ బేబీ సినిమాల్లో నటించింది. ఈ సారి వారిద్దరు కలిసి హ్యాట్రిక్ సినిమా చేస్తున్నారు.




# బహుజన బతుకమ్మను జయప్రదం చేయండి

**- బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాసరావు..**



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 30 (అక్షరంన్యూస్) ఖమ్మం :** ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ అడ్వకేట్ తిరుమలలో అధ్యక్షతన విమలక్క ఆధ్వర్యంలో ఖమ్మంలోని ఖానాపురం ప్రాంతంలో జరగబోవు బహుజన బతుకమ్మను జయ ప్రధాని కోరుతూ కరపత్ర ఆవిష్కరణ నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా పర్యావరణ పరిరక్షణ కొరకు రాష్ట్రవ్యాప్తంగా విమలక్క ఆధ్వర్యంలో జరుగు ఈ బహుజన బతకమ్మను ప్రతి ఆడబిడ్డ హాజరై జయప్రదం చేయవలసిన బాధ్యత ఉంది అన్నారు . అడ్వకేట్ ఉబ్బలపల్లి నిరోషా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నుంచి ఒకపక్క దొరసాని బతుకమ్మ నిర్వహిస్తుంటే తెలంగాణ బహుజన ఆడబిడ్డ బహుజన మహిళల స్థితిగతులు వివరిస్తూ గత 15 సంవత్సరాలుగా విమలక్క బహుజన బతకమ్మ నిర్వహించడం ఈ రాష్ట్రంలో ఒక విప్లవ ఆత్మక మార్పు కొనసాగుతుంది . బహుజన సంస్కృతిలో ప్రత్యామ్నాయంగా జరిగే ఈ బహుజన బతుకమ్మ ను జయప్రదం చేయాలని అన్నారు . అడ్వకేట్ తిరుమల్ రావు మాట్లాడుతు మహిళల పట్ల జరుగు అత్యాచారాల కారణాల వెనక సంవత్సరాల నుండి కొనసాగుతున్న బ్రాహ్మణీయ మనువాద ఆలోచనలేనని . పైవర్ణాల స్త్రీల కు ఒక న్యాయం కింది దళిత బహుజన స్త్రీలకు మరొక న్యాయం జరుగుతుందని అందుకే బహుజన స్త్రీలు ఐక్యం కావలసిన అవసరం ఉందని. రాజకీయ వాటాకై బహుజన స్త్రీలు ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకులు పోడకండి రాంబాబు , ముదిరాజ్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు లింగన్న బోయిన లక్ష్మణ్, ప్రముఖ న్యాయవాది అద్దంకి నాగేశ్వరరావు, ప్రముఖ అడ్వకేట్లు తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు..





**- వివిధ అంశాలలో పోటీల నిర్వహణ..**
**- స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జిల్లా స్థాయి యువ కళాకారుల ఎంపిక, సైన్స్ మేళా నిర్వహణ...**
**- జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి**

**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 30: (అక్షరంన్యూస్):** జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి అధికారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధికారులు, యువజన అవార్డు గ్రహీతలు పాల్గొని మాట్లాడారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి, ఆయన చూపిన మార్గాన్ని స్మరించుకున్నారు.
అనంతరం సైన్స్ మేళా, జానపద నృత్యం, జానపద గేయాలు, లైఫ్ స్కిల్ కాంపోనెంట్, యువకృతి తదితర అంశాలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా క్రీడల సంస్థ మేనేజర్ ఉదయ్ కుమార్, యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు ఉమా శంకర్, యువజన సంఘాల నాయకులు జక్కుల వెంకట రమణ, భవిష్య మెడికల్ అకాడమీ రాంరెడ్డి, అధికారులు, యువత పాల్గొన్నారు.

# షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని రోడ్డెక్కిన రైతులు





**- రైతులకు పూర్తి మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్**

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 30/అక్షరంన్యూస్:** ఎలాంటి షరతులు లేకుండా రూ. 2లక్షల వరకు ఉన్న ప్రతి రైతుకు రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవా రం ఎల్లారెడ్డి డివిజన్ లోని గాంధారి మండ ల కేంద్రంలో రైతులు భారీ ఎత్తున ధర్నా రా స్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎన్నిక ల సమయంలో 2 లక్షల రుణం ఉన్న ప్రతి రైతుకురుణమాఫీచేస్తామని అధికారంలోకి వచ్చినకాంగ్రెస్ ప్రభుత్వం రైతులనుమోసం చేస్తూ అనేక రకాల కొర్రీలుపెడుతూ ఇబ్బం దులకు గురిచేస్తుందని ఆగ్రహంవ్యక్తం చేశా రు ప్రభుత్వం వెంటనే అర్హులైన రైతులంద రికీ షరతులు లేకుండా రుణమాఫీ చేయా లని లేనిపక్షంలో సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామనిహెచ్చరించారురైతులధర్నా కు ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేం దర్ మద్దతుతెలిపారు రైతులతోపాటు రో డ్డుపై బైఠాయించి నిరసన తెలిపారుఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూఎన్నికల్లో బూటకపు వాగ్దానాలు చేసిగద్దెనెక్కిన కాం గ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి రైతు లను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు అర్హులైన రైతులందరికీ వెంటనే బేశరతుగా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు ప్ర జలదృష్టిని మరల్చడానికి హైడ్రా పేరుతో డ్రామాలు చేస్తూ రైతులకు ఇచ్చిన హామీల ను ఎగ్గొట్టాలని చూస్తే ఊరుకునేది లేదని అన్నారు ఎన్నికల సమయంలో వరి పంట కు క్వింటాలుకు 500 బోనస్ ఇస్తానని మో సం చేస్తూ ఇప్పుడు కేవలం సన్న వరికి మా త్రమే ఇస్తాననడం రైతులను మోసం చేయ డమేనని అన్నారుసీఎం రేవంత్ రెడ్డి వెంట నే రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన రైతులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

# సిపిఐ ఎం పోరాట ఫలితమే ఏఎంసీ కాలనీ ఏర్పాటు



**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు.**
**- గోదావరి ముంపు నుండి ఏ ఏం సి కాలనీకి శాశ్వత పరిష్కారం చూపాలి**
**- ఎంబీ నర్సారెడ్డి**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 30 /అక్షరం న్యూస్ :** పట్టణంలోని అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ పక్కన ఉన్నటువంటి శ్యామల వెంకట్ రెడ్డి నగర్ ను రోడ్డు విస్తరణలో భాగంగా అప్పటి అధికారులు తొలగిస్తుంటే సిపిఐఎం ఆధ్వర్యంలో చేసిన పోరాట ఫలితంగానే ఏఎంసీ కాలనీ ఏర్పాటైనదని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. సోమవారం ఏఎంసీ కాలనీ 5 శాఖ మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన జండా ఆవిష్కరణ కార్యక్రమానికి మచ్చా వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పట్టణంలో అనేక కాలనీలను ఏర్పాటు చేసిన చరిత్ర ఒక సిపిఎంకే దక్కుతుందని గుర్తు చేశారు. సిపిఐ ఎం ప్రజా ప్రతినిధులు సున్నం రాజయ్య, కుంజా బుజ్జి మీడియం బాబురావులు ఉన్న కాలంలోనే పట్టణంలోని పేదల నివసించే కాలనీలు అభివృద్ధి జరిగాయని అన్నారు. బూర్జవ రాజకీయ పార్టీలు ఎన్నికలప్పుడే ప్రజలను డబ్బుతో మభ్యపెట్టి అనంతరం కనుచూపుమేర కనిపించారని అటువంటి బుర్జ్వా రాజకీయ నాయకుల పట్ల ఇకనైనా ప్రజల అప్రమత్తంగా ఉండాలని మచ్చ కోరారు.

**వరద ముంపు నుండి శాశ్వత పరిష్కారం చూపాలి....**
**ఎం. బి నర్సారెడ్డి**

కరకట్ట స్లూయిజ్ లాను మరమ్మత్తులు చేపట్టి ఏఎంసీ కాలనీని వరద ముప్పు నుండి శాశ్వత పరిష్కారం చూపించాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నరసారెడ్డి డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం జూలై ఆగస్టు నెలలో ఏం సి కాలనీ సగ ప్రాంతం ముంపు గురవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల అప్పుడు రాజకీయాలు చేసే రంగు రంగు జెండాలు ప్రజలు కష్టాలలో ఉన్నప్పుడు కనిపించడం లేదని విమర్శించారు. ఏం సి కాలనీ ఏర్పడి 35 సంవత్సరాలు అవుతున్న ఇప్పటికీ స్థానిక సమస్యలు పూర్తి కాలేదని కేవలం రాజయ్య నిధులతోనే కాలనీ వ్యాప్తంగా రోడ్లు డ్రైన్లు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశామని నర్సారెడ్డి స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఏం సి కాలనీ అభివృద్ధి కోసం కావలసిన పోరాటాలను శాఖా మహాసభలలో రూపొందిస్తున్నామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి పట్టణ కమిటీ సభ్యురాలు ఉస్తేల జ్యోతి అధ్యక్షత వహించగా పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ నాదెండ్ల లీలావతి పట్టణ కమిటీ సభ్యులు యు జ్యోతి, డి సీతాలక్ష్మి, నాగరాజు, కుంజా శ్రీను, స్థానిక సభ్యులు అల్లాడి సత్యవతి, ముత్యాలు వెంకటేశ్వర్లు సీత రమ, రజియా, కళావతి నరసింహారావు, కొక్కెరపాటు వేంకటేశ్వర్లు,పాల్గొనగా కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అమరవీరులకు పూలు వేసి నివాళులర్పించారు.

## సిఎంఆర్ ధాన్యం పక్కదారిపై మంత్రి "తుమ్మల" కన్నెర్ర..

**- తక్షణమే ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ కు ఆదేశం..**
**- అలసత్వం వహించిన అధికారులు...**
**- ఇష్టారాజ్యంగా వ్యవహరించిన మిల్లర్లపై ఎంక్వయిరీ ...**
**- క్రిమినల్ కేసులు నమోదు,కఠిన చర్యలకు మంత్రి తుమ్మల గ్రీన్ సిగ్నల్ ...**



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 30 (అక్షరంన్యూస్):** జిల్లాలో సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టడంపై వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కన్నెర్ర చేశారు. అధికారుల అలసత్వం మిల్లర్లు ఇష్టారాజ్యంతో కోట్లాది రూపాయల ధాన్యం అక్రమార్కుల చేతిలో కి వెళ్లడం పై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ కు మంత్రి తుమ్మల స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో అక్రమంగా ధాన్యం తరలింపు పై సమగ్ర దర్యాప్తు చేపట్టాలన్నారు. ధాన్యం పక్కదారి పట్టడానికి కారకులను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ వ్యవహారంపై ప్రత్యేక అధికారులతో లోతైన విచారణ చేపట్టి తక్షణమే ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్ ను మంత్రి ఆదేశించారు. జిల్లాలో కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా మిల్లర్లు అక్రమాలకు పాల్పడ్డారని దీనిలో బాధ్యులైన ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తే లేదన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అక్రమాలకు పాల్పడిన రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృత్తం కాకుండా నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తే ఎవరిని ఉపేక్షించవద్దన్నారు. పారదర్శక పాలనకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని, దుర్వినియోగానికి పాల్పడిన వారికి శిక్ష తప్పదన్నారు. ధాన్యం అక్రమ రవాణాపై ప్రత్యేక విచారణ జరిపి, బాధ్యులపై క్రిమినల్ నమోదు చేయాలన్నారు. అక్రమార్కులను కఠినంగా శిక్షించాలని మంత్రి తుమ్మల కలెక్టర్ ను ఆదేశించారు.

## నేడు అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం....

**- జిల్లా సంక్షేమ అధికారి కే. రాంగోపాల్ రెడ్డి..**
**- వయోవృద్ధులు, వయోవృద్ధుల ఆశ్రమాలు నిర్వహించు నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొనాలి...**

**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 30 (అక్షరంన్యూస్):** సంచాలకులు,వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, హైదరాబాద్ ఆదేశాలనుసారం అక్టోబర్ 1న అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవ వేడుకలను స్థానిక టీ.టీ.డీ.సీ. నందు ఉదయం 10 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి కె. రామ్ గోపాల్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా నందు గల వయోవృద్ధులు, వయోవృద్ధుల ఆశ్రమాలు నిర్వహించుచున్న నిర్వాహకులు అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కే. రామ్ గోపాల్ రెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గంజాయి రవాణాపై స్పెషల్ డ్రైవ్



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 30 /అక్షరం న్యూస్ :** ఒడిస్సా రాష్ట్రం మల్కనగిరి నుండి తెలంగాణలోని హైదరాబాదుకు పెద్ద ఎత్తున గంజాయిని కారులో తరలిస్తుండగా ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీం పట్టుకున్నారు. ఐదు మూటాలలో 138 కేజీల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న గంజాయి విలువ రూ. 34.50 లక్షల ఉంటుందని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ తిరుపతి పేర్కొన్నారు. గంజాయి తరలిస్తు... భద్రాచలం చెక్ పోస్ట్ వద్ద పట్టుబడిన కారు డ్రైవర్ మహమ్మద్ ఫరీద్ జహీరాబాద్ గ్రామానికి చెందిన వాడని, ఇతను ముంబైలోని గంజాయి స్మగ్లర్ అయిన యూసఫ్ సాహిద్ ఖాన్ కొరకు గంజాయిని తరలిస్తున్నాడని తెలిపారు. యూసఫ్ సాహిద్ ఖాన్ పై తెలంగాణలో ఘట్కేసర్, కొత్తగూడెంలో ఐదు కేసులు ఉన్నాయని తిరుపతి తెలిపారు. ఉన్నతాధికారుల గంజాయి నిర్మూలించడానికి భద్రాచలం కేంద్రంగా ఆరు రోజులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని, ఈ ఆరు రోజుల్లో మొత్తం 12 కేసులు నమోదు చేసి, 30 మందిని అరెస్టు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కేసులలో రూ. 71 లక్షల విలువైన 228 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, మూడు కార్లు, 12 ద్విచక్ర వాహనాలను సైతం స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. గంజాయిని పూర్తిగా నిర్మూలించడానికి 18004252523 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని ఏ ఈ ఎస్ తిరుపతి కోరారు. సోమవారం నాడు జరిగిన దాడుల్లో ఏ ఈ ఎస్ తిరుపతి, సీఐ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ కరీం, కానిస్టేబుళ్లు సుదీర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 30 /అక్షరం న్యూస్ :** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు భద్రాచలం పట్టణంకి చెందిన వారు ఆరోగ్యం బాగోలేక ప్రైవేట్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొంది వాటికి సంబంధించిన బిల్లులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేయగా వారికి చెక్కులు రావడం జరిగింది. అట్టి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా సంబంధిత వారికి అందజేసారు.వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, అరికెల తిరుపతిరావు, నర్రా రాము, భోగాల శ్రీనివాస్ రెడ్డి, మామిడి పుల్లారావు, భీమవరపు వెంకటరెడ్డి, ప్రసాద్ రాజు,అన్నెం రామిరెడ్డి , బండారు నాగేశ్వరావు, ఒగ్గె రమణ, యూత్ నాయకులు గాడి విజయ్, పుల్లగిరి నాగేంద్ర, కల్లూరి భాను, జమిర్ తదితరులు పాల్గొన్నారు.

## 15 కేజీల నీటి గడ్డలను తొలగించిన నిఖిత హాస్పిటల్ అధినేత ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 30 /అక్షరం న్యూస్ :** పట్టణంలోని నిఖిత హాస్పిటల్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం, జగ్గవరం గ్రామానికి చెందిన కుంజ రత్తమ్మ , 51 సం,,లు తీవ్రమైన కడుపునొప్పితో ఇబ్బంది పడుతూ నిఖిత హాస్పిటల్లో జాయిన్ అవ్వడం జరిగింది. స్కానింగ్ చేస్తే 15 కేజీల నీటి గడ్డలు ఉన్నాయని ఆపరేషన్ చేసి వాటిని తొలగించాలని చెప్పారు. వెంటనే ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావుకి విషయం తెలియజేయగా డాక్టర్ ఆపరేషన్ చేసి 15 కేజీల నీటి గడ్డలను గంటన్నర సమయం కేటాయించి ప్రాణానికి ఎటువంటి ప్రమాదం జరగకుండా వాటిని బయటికి తీశారు. వెంటనే స్పందించి ఆపరేషన్ చేసి తొలగించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి, హాస్పిటల్ సిబ్బంది కి రత్నమ్మ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## తాళ్లూరి సత్యవతి నివాళులర్పించిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు..




**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 30 (అక్షరంన్యూస్):** సోమవారం సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ శ్రీనివాసరావు, అత్త తాళ్లూరి సత్యవతి( చిట్టెమ్మ) ఇటీవల మృతి చెందారు. సోమవారం ఆమె దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొమ్మినేని ప్రభాకర్ రావు, మోతుకూరి,శ్రీనివాసరావు, తూము, నరసింహారావు, వారాల అజయ్, సిలువేరు నరసింహారావు, తదితరులు ఉన్నారు.

## గుత్తికొండ శౌరి దశదినకర్మకు హాజరైన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 30 (అక్షరంన్యూస్):** తల్లాడ మండల పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామానికి చెందిన గుత్తికొండ శౌరి ఇటీవల ఆయన మృతి చెందారు. సోమవారం ఆయన దశదిన కర్మ కార్యక్రమం గ్రామంలో నిర్వహించారు. ఆ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించిన మంగాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు గుజ్జర్లపూడి చింటు దుగుదేవర్ రవి తాళ్ళ వెంకట్ సురేష్ మండల కాంగ్రెస్ నాయకులు , గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్నేరు వరద బాధితులకు వనిత గ్రూప్ చేయూత..



**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 30 (అక్షరంన్యూస్):** మున్నేరు వరద బాధితులకు వనిత గ్రూప్ ప్రతినిధులు అండగా నిలిచారు. సోమవారం వరదలతో సర్వస్వం కోల్పోయిన 15మంది వరధ బాధితులకు దుస్తులు, బియ్యం, నూనె, ఉల్లిగడ్డలు, గొదుమ పిండి , శానిటరి పాడ్స్, తదితర నిత్యావసరాల సరకులను సత్య మార్గం సంస్థతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వనిత గ్రూప్ ప్రతినిధులు గుడిమెట్ల రజిత, వైదేహి, హేమ, సత్యమార్గం సర్వీస్ సొసైటీ ప్రతినిధులు శ్రీలక్ష్మి, అనిత, మంజుల తదితరులు మాట్లాడుతూ ...మానవ సేవే మాధవ సేవగా బావించి వరదలు వలన తీవ్రంగా నష్టపోయిన బాధితులకు మానవత్వంతో నెల రోజుల నుంచి సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు.

## సిపిఎం సానుభూతిపరురాలు పసుపులేటి లీలావతి మృతికి నివాళి..



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 30 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం నూతనకల్లో సిపిఎం సానుభూతిపరిరాలు పసుపులేటి లీలావతి 62 గుండెనొప్పితో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం సీనియర్ నాయకులు సాయాన్ని ప్రకాష్ రావు మృతదేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ లీలావతి మరణం పార్టీకి తీరని లోటు అని వారి కుటుంబం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కష్టకాలంలో కూడా చివరి శ్వాస వరకు పార్టీలో కొనసాగారని వారి మృతి పట్ల తల్లాడ మండల కమిటీ తరపున సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కళ్యాణ కృష్ణయ్య పులి కృష్ణయ్య వంగూరి లోకేశ్వరరావు కర్లకంటి శ్రీనివాసరావు దారెల్లి కృష్ణ కళ్యాణపు వీరయ్య పసుపులేటి వెంకటేశ్వర్లు ఎక్కిరాల కృష్ణ అనుమోలు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ ఫలితాలు విడుదల చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం / సెప్టెంబర్ 30/ అక్షరం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన మెగా డీఎస్సీ పరీక్ష ఫలితాలు కేవలం 56 రోజులలోనే వెలవడించడం ఒక కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమైందని దమ్మపేట కాంగ్రెస్ నాయకులు గట్ల సర్వేశ్వరరావు పేర్కొన్నారు. గత ప్రభుత్వం విద్య పట్ల ఎంత నిర్లక్ష్యం ఊహించిందో నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో నిరుద్యోగులు ఉద్యోగవంతులు అవుతున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పకుండా నెరవేరుస్తుందని, దానికి పూర్తి అర్థం ఈ డీఎస్సీ ఫలితాలే అనితెలియజేశారు. ఈ డీఎస్సీ ఫలితాలలో ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగే వారందరికీ కాంగ్రెస్ పార్టీ తరపు నుండి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో కాంగ్రెస్ నాయకులు చిట్టిబాబు , నరేష్, తదితర కాంగ్రెస్ అభిమానులుఉన్నారు.

# ఆర్థిక సంక్షోభంలో ప్రత్యామ్నాయ రాజకీయ నేత అనుర కుమార్ దిశనాయకే




**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 30 (అక్షరంన్యూస్):** వైరా:శ్రీలంకలో సంభవించిన ఆర్థిక సంక్షోభం నుంచి రాజకీయ ప్రత్యామ్నాయం గా నూతన అధ్యక్షుడిగా మార్క్సిస్టు నేత జనతా విముక్తి పెరుమాళ్ (జేవిపి) అధినేత అనుర కుమార్ దిశనాయకే దేశ అధ్యక్షుడిగా ఘన విజయం సాధించారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. సోమవారం వైరా సిపిఎం కార్యాలయం లో మందడపు రామారావు అధ్యక్షతన జరిగిన సుందరయ్య నగర్ సిపిఎం శాఖ మహాసభలు సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ బంధు ప్రీతి, అవినీతి, అశ్రీత పెట్టుబడిదారీ విధానం మూలంగా తలెత్తున ఆర్థిక సంక్షోభం నుంచి శ్రీలంకలో ప్రజలు ప్రత్యామ్నాయ ఆర్థిక,రాజకీయాల కోసం ప్రజలు ఓట్లు వేసి దిశ నాయక్ ను గెలిపించారని అన్నారు, శ్రీలంక నూతన అధ్యక్షుడు అనుర కుమార్ దిశ నాయకే ను కమ్యూనిస్టు మార్క్సిస్టు నేతా కాదా అనే చర్చ కంటే ఆర్థిక సంక్షోభంలో ప్రత్యామ్నాయ రాజకీయ నేతగా పరిగణించాలి అని అన్నారు,బంగ్లాదేశ్ లోను ఆర్థిక సంక్షోభాలు మూలంగానే హసీనా ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేశారని భారత సరిహద్దు దేశాల్లో అస్థిర రాజకీయాలు ఆర్థిక సంక్షోభావాలు తరచు సంభవిస్తున్నాయని అన్నారు,మనదేశంలో నిరుద్యోగం తీవ్రస్థాయిలో పెరిగిందని వేతన జీవులు, పునాది వర్గాల ఆదాయాలు తగ్గి కనీస అవసరాలు తీర్చుకోలేని స్థాయిలోకి నెట్టుబడుతున్నారని అన్నారు, ఈ మహాసభలు సందర్భంగా సిపిఎం జెండా ను ఎస్ కె జమాల్ ఆవిష్కరణ చేశారు,కార్యక్రమంలో వైరా పట్టణ సిపిఎం కార్యదర్శి సుంకర సుధాకర్,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు సమత, చింత నిప్పు చలపతిరావు, సినీయర్ నాయకులు కురుగుంట్ల శ్రీనివాసరావు మల్లెంపాటి ప్రసాద్ రుద్రాక్షల నరిసింహాచారి , నారి కొండ అమరేంద్ర,వడ్లమూడి మధు ఎన్ రాంబాబు, ఎస్ కె నాగుల్ పాషా తదితరులు పాల్గొన్నారు . సిపిఎం నూతన కార్యదర్శి గా ఎస్ కె నాగుల్ పాషా ఎన్నికైనారు.

# తిరుపతి లడ్డు కల్తీ పట్ల వైరాలో నిరసన..







**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 30 (అక్షరంన్యూస్):** వైరా లో చైతన్య ఇందు వేదిక ఆధ్వర్యంలో సోమవారం తిరుమల తిరుపతి లడ్డు కల్తీ నిరసిస్తూ భక్తులు పెద్ద ఎత్తున వైరా పాత సెంటర్ నుండి వైరా రింగ్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్భంగా స్థానిక రింగ్ రోడ్డు వద్ద జరిగిన కార్యక్రమంలో పైడిపల్లి జగన్ ,నుకల అన్నపూర్ణ, గ్రాంది లక్ష్మీ నారయణ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో తిరుమల తిరుపతి దేవస్థానానికి ఎంతో ప్రఖ్యాతిగాంచిన పేరు ఉంది అలాంటి పవిత్ర పుణ్య పుణ్యక్షేత్రంలోని లడ్డూలను కలిపి చేయటం దురదృష్టకరం హిందువుల మానవ భావాలను దెబ్బతీయడంతో పాటు దేవాలయ ఖ్యాతిని చెడగొట్టారని ఆయన అన్నారు. లడ్డు కలిపి విషయంలో ఎంతటి వారినైనా సరే వదిలిపెట్టకుండా విచారణ చేసి శిక్షించాలని అప్పుడే తిరుమల తిరుపత పవిత్రత నిలబడుతుందన్నారు. ఎంతో పవిత్రత గల తిరుమల తిరుపత లడ్డును కలిగి చేయటం ఎంతో పాపమని వారు అనుభవించక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా విశ్వేశరావు,మెట్టపల్లి కిరణ్, మెట్టల్లి రాఘవరావు, కొంగర వెంకట్రావు, వేణు, వరదరాజులు, పైడిపల్లి శ్రావణి, కొంగర జ్యోతి,రంగ వాసవి ,కొండపల్లి రాజారావు, చెరుకూరి శ్రీనివాసరావు ,దావులూరి దినేష్ ,మర్రిశెట్టి జనార్ధన్ మిట్టపల్లి రమణ పాల్గొన్నారు.

# కీచక ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించాలి

- విద్యార్థినులను లైంగిక వేధింపులకు గురి చేస్తే సహించం..
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కిచక ఉపాధ్యాయుని దిష్టిబొమ్మ దగ్ధం..




**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 30 (అక్షరంన్యూస్) ఖమ్మం :** విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన కొందరు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ వృత్తికే కళంకం తెస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికల రామకృష్ణ అన్నారు. ఇటీవల వైరా మండల పరిధిలోని పాలడుగు గ్రామంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారని ఇటువంటి ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించాలని రామకృష్ణ అన్నారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కీచక ఉపాధ్యాయుని దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడుతూ గౌరవప్రదమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులే ఆ వృతికి మచ్చ తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆయన మండిపడ్డారు. విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, అనుచితంగా ప్రవర్తించి మొత్తం ఉపాధ్యాయ వృత్తినే భ్రష్టు పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. విద్యార్థినులను తమ వెకిలి చేష్టలతో వేధింపులకు గురిచేసి, విద్యార్థినులు పాఠశాలకు రావాలంటేనే భయపడేలా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ఒకవైపు ప్రైవేట్ విద్యాసంస్థల జోరుకు ప్రభుత్వ విద్యా రంగం కుదేలై పోతుంటే దాన్ని రక్షించాల్సింది పోయి, భక్షిస్తుంటడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించే కీచక ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించి, ఉపాధ్యాయ వృత్తి నుండి తొలగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు శివ నాయక్ ,వంశీ, మనోజ్ రాకేష్ మౌనిక ప్రవళిక చైతన్య రమ్య దివ్య అను సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# లడ్డు ప్రసాదం కల్తీ దోషులను శిక్షించాలి







- తిరుపతి లడ్డు వివాదంపై హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ ...

**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 30 (అక్షరంన్యూస్):** తిరుమల లడ్డు ప్రసాదం అపవిత్రం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలంటూ వైరా హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో భక్తులు సోమవారం ప్రాయశ్చిత్త నిరసన పాదయాత్ర చేపట్టారు. వైరా కోదండ రామాలయం నుండి మధిర రింగ్ రోడ్డు సెంటర్ బస్టాండ్ సెంటర్ వరకు హిందూ బంధువులందరూ నీరసన ర్యాలీ చేపట్టారు. హిందూ చైతన్య వేదిక నిర్వాహకులు మాట్లాడుతూ హిందూ దేవాలయాలపై ప్రభుత్వ పెత్తనం వైదొలగాలని పూజ్య పీఠాధిపతులు స్వామీజీలు ఆధ్యాత్మిక మరియు సామాజికవేత్తలతో ధార్మిక పరిషత్ ను ఏర్పాటు చేసి దేవాలయాల వ్యవస్థను నిర్వహించాలని కోరారు దేవాలయాల్లో అన్యమత ఉద్యోగస్తులను వెంటనే తొలగించాలని అన్యాక్రాంతమైన దేవాలయాల భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని దేవాలయ స్థిర చర ఆస్తులనుపరిరక్షించాలని వారు కోరారు.దేవాలయ వాణిజ్య సముదాయలలో దుకాణాలను హిందువులకు ఇవ్వాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం దేవాలయాల్లో పూజ ప్రసాదాల తయారీకి వినియోగిస్తున్న వస్తువులపై అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించాలని హిందూ చైతన్య వేదిక కోరింది. తిరుమల తో పాటు వివిధ దేవాలయాలు తిష్ట వేసిన అన్యమతస్తులను ప్రభుత్వాలు జోక్యం చేసుకొని తొలగించాలని వారి డిమాండ్ చేశారు. ఆధ్యాత్మిక చింతన కలిగిన భక్తి భావంతో ఉన్న వారినే ఉద్యోగులుగా కొనసాగించాలని కోరారు. ఇరు ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో వనమా విశ్వేశ్వరరావు వైరా హిందూ చైతన్య వేదిక సభ్యులు గ్రంధి లక్ష్మీ నరసయ్య పైడిపల్లి జగన్మోహన్ రావు మిట్టపల్లి రాఘవరావు కొండపల్లి రాజారావు సంపసాల వరదరాజు దావులూరి దినేష్ చెరుకూరి శ్రీనివాసరావు మోరిశెట్టి జనార్ధన్ అనుమోలు భాస్కరరావు మిట్టపల్లి వెంకటరమణ తాటికొండ రాము మిట్టపల్లి కిరణ్ లోకా వేణు మిట్టపల్లి రాజ్యలక్ష్మి గజ్జలమణి నూకల అన్నపూర్ణ రంగావాసవి పైడిపల్లి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# వీధిలైట్లు రోడ్డు సౌకర్యం కల్పించాలని వినతి



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 30(అక్షరం న్యూస్):** ఓదెల గ్రామంలో 9వ వార్డులో కరెంటు వెలుతురు లేక ప్రజలకు అనేక ఇబ్బందులు పడుతున్నారని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని కలెక్టర్ వినతి పత్రం ఇచ్చిన తాటికొండ కృష్ణమాచారి ఈ సందర్భంగా కృష్ణమాచారి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తొమ్మిదో వార్డులో రోడ్డు కరెంటు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని రాత్రివేళలో బయటికి రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారని గత కొన్ని సంవత్సరాలుగా మండల అధికారులు గాని స్థానిక సర్పంచి కార్యదర్శి విన్నవించిన సమస్యలు పట్టించుకోవడంలేదని దీనివల్ల వార్డులో ఉన్న ప్రజలు కరెంటు వెలుతురు మరి రోడ్డు సౌకర్యం లేక చాలా ఇబ్బంది పడుతున్నారని వెంటనే వాటిని గుర్తించి కరెంటు స్తంభాలు వేసి వెలుతురు అదే విధంగా రోడ్డులో నిర్మాణం చేయాలని కోరడం జరిగిందని తాటికొండ కృష్ణమ్మ చారి అన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609